

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 53 | కర్నూలు | మంగళవారం మార్చి 31 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



# హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

**యువత రాజకీయాల్లోకి రావాలి...టిడిపి అవకాశం ఇస్తుంది**
**పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం**
**సూళ్లూరుపేటలో టిడ్కో ఇళ్లను పంపిణీ**
**రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మందికి సొంతిల్లు**
**ఇండ్ల పండగ జరుగుతోందన్న సిఎం చంద్రబాబు**
**గత వైసిపిది పనికిమాలిన ప్రభుత్వం అంటూ విమర్శలు**





తిరుపతి,మార్చి30(శ్రీచక్ర) : రాజధాని అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్దిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మొత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మొదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మొత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపు కుంటున్నాం. ఇది ఒక చరిత్ర. మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోందని అన్నారు. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్ళు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్దిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ అఔఉ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం.

## మూలపేట పోర్టు 70-శాతం పూర్తి చేశాం

**వైసిపి క్రెడిట్ చోరీకి యత్నిస్తోంది**
**హోంమంత్రి వంగలపూడి అనిత**

విజయనగరం,మార్చి30(శ్రీచక్ర) ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్ఠంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవ్ టీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూలపేట పోర్టు 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ప్రతీ విషయంలో 'క్రెడిట్' చోరీ చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చిచెప్పారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టే చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని.. ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా? లేదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు. 'ప్రాజెక్టుల కోసం ఏ రైతు కూడా కన్నీరు కారుస్తూ భూమి ఇవ్వకూడదు. అది మా పాలసీ' అని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అహర్నిశలు కష్టపడుతున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# ఏఐ వీడియోలతో అప్రమత్తంగా ఉండాలి..

**అస్సాం కార్యకర్తలకు మోదీ దిశానిర్దేశం**



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి పెట్టాలని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ కార్యకర్తలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నమో యాప్ ద్వారా 'మేరా బూత్ సబ్‌సే మజబూత్ సంవాద్' ప్రోగ్రాంలో ప్రధాని సోమవారంనాడు పాల్గొన్నారు. అస్సాంలో బీజేపీ-ఎన్డీయే మూడోసారి ఘనవిజయం సాధించేందుకు కార్యకర్తలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కూటమికి రాష్ట్రంలో సంపూర్ణ మద్దతు ఉందని, కార్యకర్తల ఫీడ్‌బ్యాక్‌తో ప్రచారం మరింత పటిష్ఠమవుతుందని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా అస్థిరత ఉండేదని ప్రధాని అన్నారు. గత శతాబ్ద కాలంలో అనేక రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లు కాంగ్రెస్ హయాంలో పాలనను గుర్తించుకోవాలన్నారు. చిన్న పొరపాటు జరిగినా అస్సాం మళ్లీ వెనక బాటపడుతుందని, నిలకడైన అభివృద్ధికి శాంతి, సుస్థిరత అనివార్యమని చెప్పారు.ఎన్నికల సమయంలో ఏఐ జనరేటెడ్ నకిలీ వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు ప్రధాని సూచించారు. తప్పుడు సమాచారం వల్ల ప్రజాస్వామ్య ప్రక్రియకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. తిరుగుబాటు సంస్థలు, విద్యార్థి సంఘాలతో సురక్షితమైన ఒప్పందాలు చేసుకోవడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దాంతో ఈ ప్రాంతంలో సుదీర్ఘకాలం అశాంతి కొనసాగిందని తెలిపారు. కాగా, నియోజకవర్గాల పునర్విభజన తరువాత అస్సాంలో ఎన్నికలు జరగడ ఇదే మొదటిసారి. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. ప్రస్తుత అసెంబ్లీలో అధికార బీజేపీకి 64 మంది సభ్యుల బలం ఉంది. దాని భాగస్వాపక్షమైన ఏజీపీకి 9 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. యూపీపీఎల్‌కు 7, బీపీఎఫ్‌కు ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు. విపక్షంలో కాంగ్రెస్‌కు 26 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, ఏఐయూడీఎఫ్‌కు 15 మంది, సీపీఎంకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యే కూడా సభలో ఉన్నారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొంటాం

**8గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు**
**కోవూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం**
**ఎమ్మెల్యే ప్రశాంతితో కలిసి పరిశీలించిన మంత్రి నాదెండ్ల**



నెల్లూరు,మార్చి30(శ్రీచక్ర) చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం అమ్మిన ఎనిమిది గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూస్తున్నామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలోనూ రైతులు.. డబ్బులు వేగంగా పడుతున్నాయని చెప్పడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా కల్లాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. నెల్లూరు జిల్లా సాగు చాలా ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 40 నుంచి 60 రోజులు ఆలస్యంగా దిగుబడి వచ్చే ప్రాంతమిది అని చెప్పుకొచ్చారు. సోమవారం ఉదయం కోవూరు మండలం ఇనమడుగులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లా నుంచి ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని, రైతులను నిలువునా ముంచేశారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అప్పటి నేతలు గోల్‌మాల్ చేసి రూ.82 కోట్ల మేర అవినీతి చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు వ్యవస్థలను క్రమబద్ధీకరిస్తున్నామని చెప్పారు. గత ఏడాది 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఈ ఏడాది 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 60 వేల మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. రైతులకు తేమ సమస్య ఉందని, 22 శాతం తేమ ఉన్నా ధాన్యం తీసుకునేలా ఆదేశాలు ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

**ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు**
**సమాంతర ప్రభుత్వాలు నడిడిపిన మావోయిస్టులు**
**నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన**



న్యూఢిల్లీ,మార్చి30(శ్రీచక్ర) : చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది.

# సంపాదకీయం

## నామమాత్రంగా కమ్యూనిస్ట్ పార్టీలు

భారత రాజకీయ చరిత్రలో ఒకప్పుడు శక్తివంతమైన శక్తిగా, పేద ప్రజల గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు నామమాత్రంగా మిగిలాయి. ప్రజల తరఫు, కార్మికుల తరఫున ఎన్నో పోరాటాలుచేసి, హక్కుతు సాధించిన కమ్యూనిస్టులను ఇప్పుడు పట్టించుకునేవారు తగ్గిపోతున్నారు. ఉద్యమాల వరకు మాత్రమే వాటిని ఆదరిస్తున్నారు. ప్రజా ప్రదినిధులుగా చట్ట సభలకు మాత్రం పంపడం లేదు. ఇందుకు కారణం వారు అనుసరిస్తున్న బూర్జువా విధానాలే. తాజాగా సీపీఎం (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ? మార్క్సిస్ట్) నేత ప్రకాశ్ కారత్ విజయవాడలో చేసినవ్యాఖ్యలు ఈ పార్టీల పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ప్రధాని మోదీ విదేశాంగ విధానంపై, ముఖ్యంగా పశ్చిమాసియా యుద్ధంపై భారత వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కానీ ఈ విమర్శలు వాస్తవ భౌగోళిక రాజకీయాలకు దూరంగా, ఆదర్శవాదపు కోణంలోనే ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రధాని మోదీ అమెరికాకు సాగిలపడ్డారని కారత్ ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను భారత్ ఖండించకపోవడాన్ని ఆక్షేపించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను ఖండించకపోవడంపై విమర్శలు చేశారు. పశ్చిమాసియా యుద్ధంపై భారత వైఖరిని 'దారుణం'గా ఉందని అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలు వినడానికి భావోద్వేగపూరితంగా అనిపించినా, వాస్తవ భౌగోళిక రాజకీయాల దృష్ట్యా ఇవి అప్రాయోగికం. భారత్ ప్రస్తుతం బహుళ ధ్రువాల విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోంది. ఇరాన్‌తో మంచి సంబంధాలు ఉన్నప్పటికీ, అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం, ఇజ్రాయెల్‌తో రక్షణ సహకారం దేశ జాతీయ ప్రయోజనాలకు కీలకం. రష్యాతో భారత్ స్నేహంపై ఇప్పటికే అమెరికా అసంతృప్తిగా ఉంది. టారిఫ్‌లు, ఆర్థిక ఒత్తిళ్లు విధిస్తోంది. ఇరాన్ దాడులను ఖండిస్తే అమెరికా మరింత ఆగ్రహించి, పాకిస్తాన్‌ను చేరదీసే ప్రమాదం ఉంది. ఇక ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇజ్రాయెల్ భారత్‌కు ఆయుధ సాయం అందించింది. ఇరు దేశాల మధ్య రక్షణ, వ్యవసాయం, సాంకేతిక రంగాల్లో గాఢమైన సహకారం ఉంది. ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తే ఈ సత్సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇరాన్‌తో భారత్‌కు చమురు సరఫరా, చాబహార్ ఓడరేవు వంటి వ్యూహాత్మక అవసరాలు ఉన్నాయి. కానీ కశ్మీర్ అంశంలో ఇరాన్ పాకిస్తాన్‌కు మొగ్గుచూపడం గమనార్హం. కశ్మీరీలు ఇరాన్ ప్రజలకు విరాళాలు పంపించగా, ఇరాన్ కశ్మీర్‌ను, భారత్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ట్వీట్ చేసింది. దీనికి పాకిస్తాన్ అభ్యంతరం చెప్పగానే ఆ ట్వీట్‌ను తొలగించింది. ఇది ఇరాన్ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తుంది. రాజకీయాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఒకప్పుడు బలంగా ఉండేవి. ఈశాన్య రాష్ట్రాలు, కేరళలో అధికారంలో ఉండేవి. కానీ కాలానుగుణంగా మారకపోవడం, పాత విధానాలనే అవలంబిస్తుండడంతో కమ్యూనిస్టులకు ఆదరణ తగ్గుతోంది. 2004లో సీపీఎంకు 40కిపైగా ఎంపీలు ఉన్నారు. నాడు యూపీఏ ప్రభుత్వం సీపీఎం మద్దతుతోనే ఏర్పడింది. కానీ 2014 నాటికి 9 సీట్లకు పడిపోయింది. 2019లో కేవలం 3 సీట్లు గెలిచింది. 2024లో 4 స్థానాల్లో విజయం సాధించింది. కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికీ 20వ శతాబ్దపు ఆదర్శాలతోనే బతికున్నాయి. మారుతున్న భౌగోళిక రాజకీయా జలను, వ్యూహాత్మక అవసరాలను అర్థం చేసుకోలేకపోతు న్నాయి. ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం, భారత ఆర్థిక వ్యవస్థ మార్పుల కు అనుగుణంగా తమ సిద్ధాంతాలను మార్చుకోలేదు. దేశ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించే సామర్థ్యం కమ్యూనిస్టుల కు ఉంది. కానీ వారు ఎప్పుడూ ప్రతిపక్ష పాత్రకే పరిమితమ య్యారు. విమర్శలు చేయడం తప్ప, పరిష్కారాలు సూచించడంలో విఫలమయ్యారు. 'నేలవిడచి సాము చేయడం' వల్ల ప్రజాదరణ కోల్పోయారు. సీపీఎం, సీపీఐల మధ్య మాత్రమే కాకుండా, పార్టీల లోపల కూడా తీవ్ర విభేదాలు ఉన్నాయి. ఒకప్పుడు కార్మికులు, రైతాంగం మధ్య బలమైన పునాది ఉన్న కమ్యూనిస్టు పార్టీలు, ఇప్పుడు ఆ వర్గాల నుంచి కూడా దూరమయ్యాయి. ట్రేడ్ యూనియన్ ఉద్యమాలు, రైతు పోరాటాల్లో పార్టీల పాత్ర క్షీణించింది. భారత్ కమ్యూనిస్టు విధానాలను అనుసరిస్తే చాలా దేశాలకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

# నెమళ్లకుంట గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**కలెక్టర్ దత్తత గ్రామంలో పలు కార్యక్రమాల ప్రారంభం**

**ఆర్.ఓ ప్లాంట్, సీసీ రోడ్లు, గృహాల ప్రారంభోత్సవం**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**





నంద్యాల, మార్చి 30 (శ్రీచక్ర): బండిఆత్మకూరు మండలంలోని పి4 కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి దత్తత తీసుకున్న నెమళ్లకుంట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా ఐటిడిఎ సంస్థ నిర్మించిన కమ్యూనిటీ భవనం, గృహ నిర్మాణ పథకం కింద నిర్మించిన గృహాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జి.సి. పాలెం గ్రామం నుండి నెమళ్లకుంట గ్రామంలోని ఎంపీపీ పాఠశాల వరకు నిర్మించిన సీసీ రోడ్డును కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "పి4 మార్గదర్శి - బంగారు కుటుంబం" కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.50 లక్షల గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని, నంద్యాల జిల్లాలో మొత్తం 1,987 గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గత ఏడాది కాలంలో ఈ నియోజకవర్గంలో సుమారు 29 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. నెమళ్లకుంట గ్రామంలో ప్రజల అభ్యర్థన మేరకు ఆర్.ఓ ప్లాంట్, గ్యాస్ సిలిండర్లు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వంటి సౌకర్యాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో అంగన్‌వాడీ కేంద్రం కూడా పూర్తి కానుందని పేర్కొన్నారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆరోగ్య సేవల పరంగా "మీ ఇంటికి మీ డాక్టర్" కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మొబైల్ హాస్పిటల్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రతిరోజూ సుమారు 100 కుటుంబాలకు వైద్య సేవలు అందుతాయని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నెమళ్లకుంట గ్రామంలోని చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గ్రామ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ నెమళ్లకుంట గ్రామాన్ని దత్తత తీసుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా మినరల్ వాటర్ ప్లాంట్, కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని వినియోగించుకుని ప్రజలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. కేవలం ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే రు.2.35 లక్షలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రు.1 లక్ష ఇవ్వడం ద్వారా ఒక్కో ఇంటికి రు.3.35 లక్షల ఆర్థిక సాయం అందుతున్నట్లు చెప్పారు. గ్రామంలో ఇప్పటికే 26 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్‌ఈ నాగరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యం

**జిల్లాలో ఘనంగా లబ్ధిదారుల గృహ ప్రవేశాలు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్**






కర్నూలు, మార్చి 30 (శ్రీచక్ర): పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్ తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల గృహ ప్రవేశాల సందర్భంగా జోహారాపురం లోని నజీబున్నిస బేగం, షేక్ గౌస్ బాషా ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పాల్గొని సంప్రదాయబద్ధంగా ప్రభుత్వం తరపున కొత్త బట్టలను లబ్ధిదారులకు బహూకరించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ గతంలో అద్దె ఇళ్లకు నెలకు ఎంత కిరాయి చెల్లించేవారు, ఇప్పుడు సొంత ఇళు గృహ ప్రవేశం చేసుకున్న తర్వాత ఎలా అనిపిస్తుందని లబ్ధిదారులను ఆరా తీశారు.. గతంలో అద్దె ఇళ్లలో నెలకు కిరాయి చెల్లించడానికి చాలా ఇబ్బందులు పడేవారమని, అటువంటి తరుణంలో 2025 నవంబర్ లో సచివాలయంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే మాకు శాంక్షన్ అయిన డబ్బుతో గృహమును నిర్మించుకొని ఈరోజు గృహ ప్రవేశం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు తమ యొక్క ఆనందాన్ని మంత్రి, కలెక్టర్ లతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్లు కట్టించుకోవడం అనేది ఒక కల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను ఒక ఎమోషన్‌గా పరిగణిస్తూ, వీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేదవాడి ఇళ్ల నిర్మాణాల కలను సాకారం చేస్తున్నారన్నారు. ఖఓంజ (ప్రధాన మంత్రి ఆవాస్ యోజన) పథకాలను సరిగ్గా వినియోగించుకుంటే, లబ్ధిదారులకు రూ. 2.5 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందన్నారు. అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలన్నారు. ఇప్పటికే ఇళ్లు పూర్తి చేసుకున్న వారు గృహప్రవేశం చేసుకొని చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పురసేవ (ఖబీతీజీవలజీ) యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ యాప్ లో నమోదైన సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి డ్యాష్‌బోర్డ్ కు అనుసంధానించబడి ఉంటాయని, దీనివల్ల జవాబుదారీతనం మరింత పెరుగుతుందని మంత్రి వివరించారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 10 సూత్రాలలో భాగంగా ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్లు ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంకా 17 వేల మందికి ఇళ్ల స్థలాలు కావలసిన అవసరం ఉందని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ఖఓంజ 2.0 అర్బన్ కింద ఈరోజు లబ్ధిదారుల గృహ ప్రవేశాలు చేయడం జరిగిందన్నారు. ఖఓంజ 2.0 అర్బన్ లో వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండి, సొంత స్థలం ఉన్న వారికి రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇప్పటివరకు ప్రస్తుతం జిల్లాలో 2,600 ఇళ్లు మంజూరయ్యాయి, అందులో 1,000 ఇళ్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను అక్టోబర్ లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా ఇంటి స్థలం ఉండి 3 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నట్లయితే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఖఓంజ 2.0 గ్రామీణ కింద స్వీకరించిన దరఖాస్తులలో 30,000 మంది అర్హులుగా ఉన్నారన్నారు. సంబంధిత వారికి యూనిట్ ధర 2.39 లక్షలతో ఇళ్లు మంజూరు చేయబడతాయన్నారు. ఖఓంజ 1.0 కి సంబంధించి గతంలో మంజూరైన 53,000 ఇళ్లలో 30,000 పూర్తయ్యాయన్నారు. మిగిలిన 20,000 ఇళ్లను సెప్టెంబర్ 2026 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ూఅ, ఃఅ మరియు ూ లబ్ధిదారులకు అదనంగా ?50,000 నుండి ?70,000 వరకు సాయం అందించామన్నారు. అంతకముందు కర్నూలు నగరంలోని శరీన్ నగర్ లో నాగన్న, లక్ష్మీదేవి ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమమును కలెక్టర్ ప్రారంభించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు సంప్రదాయబద్ధంగా ప్రభుత్వం తరఫున కొత్త బట్టలను కలెక్టర్ బహూకరించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# టీవీలలో డైరెక్షన్ డిపార్ట్మెంట్ లలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం :కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, మార్చి 30 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ శ్విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని హైదరాబాద్ లో ఈదర వెంకట రమేష్ డైరెక్షన్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామర్ గా పనిచేస్తున్నాడు, నేను శేఖర్ డాన్స్ మాస్టర్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నపుడు పరిచయం అయ్యాడు . పలు టీవీలలో డైరెక్షన్ డిపార్ట్మెంట్ లలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.11 లక్షల 13 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, వెంకటరమణ కాలనీకి చెందిన లోకేష్ ఫిర్యాదు చేశారు. ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులలో ఒక అటెండర్ పోస్టు ఖాళీ గా ఉందని, ఆ ఒక్క ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో పనిచేసే ఒక అడ్మినిస్ట్రేషన్ అధికారి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్, గౌలీగేరి కి చెందిన అర్జున్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యాంజలి పథకం కింద కాంట్రాక్టు బేసిక్ ప్రకారము కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగనీ ఇప్పిస్తానని చెప్పి గూడూరుకు చెందిన కరుణాకర్ రూ.3 లక్షలు తీసుకొని ఒక నెలలో జాయినింగ్ లెటర్ వస్తుందని చెప్పి మోసం చేశాడని కర్నూలు, ముజఫర్ నగర్ కు చెందిన శివకుమార్ ఫిర్యాదు చేశారు. కర్నూల్ ఆగ్రో స్కై కంపెనీకి చెందిన ఒక వ్యక్తి రూ. 5 లక్షల 95 వేలకు అగ్రికల్చర్ స్ప్రేయింగ్ డ్రోన్ ఇప్పిస్తామని , ఉపాధి , శిక్షణ కూడా ఇప్పిస్తామని, నెలకు లక్ష దాకా ఆదాయం వస్తుందని మోసపూరిత మాటలు చెప్పి ఫేక్ డ్రోన్ ప్రోడక్ట్ ఇచ్చి మోసం చేశాడని కర్నూలు, రేమట చెందిన కు ప్రభాకర్ శెట్టి ఫిర్యాదు చేశారు. మిర్చి పంటను కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండలం కు చెందిన హుస్సేన్ ఫిర్యాదు చేశారు. నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు, నా భర్త గుండెపోటుతో చనిపోతే వచ్చిన (ఇన్సూరెన్స్) భీమా డబ్బులు ఇవ్వకుండా నా మరిది , అత్త కలిసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని ఆలూరుకు చెందిన సుగుణ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివ శంకర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనకు 'పీ4' పునాది

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**తొలి వార్షికోత్సవంలో మార్గదర్శకులకు ప్రశంసా పత్రాలు**



కర్నూలు, మార్చి 30 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ (పీ4) కార్యక్రమం పేదరిక నిర్మూలనకు బలమైన పునాదిగా నిలుస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీ4 పథక తొలి వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మార్గదర్శకులు క్రిష్ణకిషోర్, షా ఫహద్ సయ్యద్, సోమిశెట్టి శ్రీకాంత్, కే.శేషగిరి శెట్టిలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు బంగారు కుటుంబాలు తమకు కలిగిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పీ4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వంతో పాటు ప్రజలు, ప్రైవేట్ సంస్థలు కలిసి పని చేయడం వల్ల సమాజంలో స్థిరమైన మార్పులు తీసుకురావచ్చన్నారు. పేద కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఈ విధానాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, ఉన్నత స్థానాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఇతరత్రా వర్గాల ప్రజలు మార్గదర్శకులుగా నమోదు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

శ్రీచక్ర

మంగళవారం మార్చి 31 2026

# ఒక్క ఉద్యోగం కుటుంబాన్ని పోషిస్తుంది

**ప్రతి మూడు నెలలకోసారి జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం**

**యువత ఉద్యోగాలు పొందేందుకు నైపుణ్యాలు నేర్చుకోవాలి**

**కర్నూలులో జాబ్‌మేళా ప్రారంభించిన మంత్రి టీజీ భరత్ గుప్తా**



కర్నూలు, మార్చి 30 (శ్రీచక్ర): ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 కంపెనీల్లో 1125 ఉద్యోగాలను ఈ జాబ్‌మేళా ద్వారా భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. యువతీ, యువకులు తగిన నైపుణ్యాలతో ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువత ఆ తర్వాత అదే కంపెనీలో స్థిరంగా ఉద్యోగం చేయాలన్నారు. కంపెనీలో పనికి తగ్గట్టు స్కిల్స్ కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓర్వకల్లుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా కంపెనీలు తీసుకొస్తున్నామన్నారు. జైరాజ్ ఇస్పాత్ కంపెనీని అప్పట్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారని, ఇప్పుడు అదే కంపెనీ మరో రూ.6వేల కోట్లతో పెట్టుబడి పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అవసరమైన మేరకు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, ఏపీఐఐసీ డైరెక్టర్ జగదీష్ గుప్తా, డీఎస్పీ మెహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి





మంత్రాలయం , మార్చి 30(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని వగరూర్ గ్రామంలో కురువ గోవిందమ్మ జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన గృహాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సోమవారం రిబ్బన్ కట్ ప్రారంభించారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న ఆయనకు వైఎస్సార్ సీపీ నాయకులు , కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అనంతరం కురువ గోవిందమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి , వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి , వైఎస్సార్ సీపీ మండల ఇన్చార్జ్ విశ్వనాథ్ రెడ్డి , వైఎస్సార్ సీపీ నాయకులు , కార్యకర్తలు , సచివాలయం అధికారులు ఉన్నారు. మాజీ సర్పంచ్ శ్రీను ను పరామర్శించిన ఎమ్మెల్యే :- వగరూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీను గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాద పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ,వైఎస్ ఆర్సిపి మండలాధ్యక్షుడు భీమిరెడ్డి ,ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డి తో కలిసిఇంటికి వెళ్లి పరామర్శించి , ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలన్ని , ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

## కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్

కర్నూలు, మార్చి 30 (శ్రీచక్ర): ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ సూచించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని సి. క్యాంప్, కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మరియు పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వద్ద రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలపై వారికి విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, రోడ్డు భద్రతా నియమాలు వంటి అంశాలపై ట్రాఫిక్ సిఐ వివరంగా తెలియజేశారు. అలాగే పెండింగ్ చలాన్లను చెల్లించాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మరియు బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అవగాహన వీడియోల ద్వారా ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు.



# బేతంచర్లలో ఘనంగా గృహ ప్రవేశాల వేడుక

**లబ్ధిదారులకు నూతన ఇళ్ల అందజేత**

**డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**





డోన్, మార్చి 30 (శ్రీచక్ర): నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ పరిధిలోని బేతంచర్ల పట్టణం శేషారెడ్డి నగర్‌లో లబ్ధిదారులకు నిర్మించిన నూతన గృహాల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కొత్త ఇళ్లను పొందిన కుటుంబాలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి 2029 నాటికి సొంత ఇల్లు కల్పించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా భావిస్తూ గృహనిర్మాణ రంగంలో ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే మొదటి విడతగా 2025 నవంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,00,192 గృహాలను లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వం, రెండో విడతలో భాగంగా మరో 2,50,893 గృహాలను పేద, మధ్యతరగతి కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గృహ వసతి హక్కును ప్రతి కుటుంబానికి అందించడంలో ఇది చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో సామాజిక సమానత్వం, జీవన ప్రమాణాల మెరుగుదల స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. "ఇల్లు అనేది ఒక కుటుంబానికి భద్రతను, భవిష్యత్తు తరాల అభివృద్ధికి పునాదిని అందిస్తుంది. ఆ పునాదిని బలపరచడమే ప్రభుత్వ సంకల్పం" అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల అభివృద్ధి కోసం మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## నంద్యాల నియోజకవర్గంలో ఘనంగా గృహ ప్రవేశోత్సవాలు

## లబ్ధిదారులకు ఇళ్లను అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





నంద్యాల, మార్చి 30 (శ్రీచక్ర) : నంద్యాల నియోజకవర్గ పరిధిలోని రైతు నగర్‌లోని శిల్పా నగర్‌లో నిర్మించిన గృహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లబ్ధిదారులకు ఘనంగా పంపిణీ చేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 2,50,893 ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో నిర్వహించిన ఈ గృహ ప్రవేశోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇళ్లలో నివాసం ప్రారంభించిన కుటుంబాలతో ముచ్చటించి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదవారికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. సొంతింటి కల నిజమైన ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి ఫరూక్ గారికి, ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, స్థానిక నాయకులు కోమలి హోటల్ మధు, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, లబ్ధిదారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కో-ఆపరేటివ్ సొసైటీని ఆప్కోలో విలీనం చేస్తే తీవ్రంగా నష్టపోతామంటున్న చేనేత కార్మికులు,

ఎమ్మిగనూరు, మార్చి,30( శ్రీ చక్ర):-వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ నూరుల్ ఖామర్ ని కలిసి ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీని ఆప్కోలో విలీనం కాకుండా చర్యలు తీసుకోవాలని లేనియెడల చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోతారని సమస్యలపై ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు కామర్తి నాగేశప్ప, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే. శివప్రసాద్ ,నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మిాసాల బండ నీలకంఠ,ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు మధు బాబు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చేనేతల ఆత్మగౌరవానికి, జీవనాధారానికి ప్రతీకగా నిలిచిన సంస్థ అని, డాక్టర్ పద్మశ్రీ మాచని సోమప్ప స్థాపించిన ఈ సొసైటీ ద్వారా వేలాది కుటుంబాలు నేటికీ ఉపాధి పొందుతున్నాయని తెలిపారు. ఇలాంటి చారిత్రక, ఆర్థిక ప్రాధాన్యత కలిగిన సొసైటీని ఆప్కోలో విలీనం చేయడం వల్ల చేనేతలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కో ఆపరేటివ్ సొసైటీని అప్కోలోకి విలీనం అయితే జరిగే తీవ్ర నష్టాలను, కలిగే అన్యాయాలను వారుక్లుప్తంగా జాయింట్ కలెక్టర్కు వివరించారు.సొసైటీ స్వయం ప్రతిపత్తి పూర్తిగా కోల్పోతుందని, స్థానికంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చేనేతల చేతుల్లో ఉండదని తెలిపారు.చేనేత కార్మికులకు నేరుగా లభించే లాభాలు, ప్రోత్సాహకాలు తగ్గిపోవడంతో వారి ఆదాయం తీవ్రంగా నష్టపోతుందని పేర్కొన్నారు.మధ్యవర్తిత్వ వ్యవస్థ పెరగడంతో చేనేతలకు సరైన ధరలు అందక నష్టాలు పెరిగే అవకాశముందని చెప్పారు.స్థానిక అవసరాలకు అనుగుణంగా నడుస్తున్న ఉత్పత్తి, విక్రయ విధానాలు దెబ్బతింటాయని, సంప్రదాయ చేనేత రంగం బలహీనపడుతుందని తెలిపారు. సొసైటీ ద్వారా లభించే ఉపాధి అవకాశాలు తగ్గి, వేలాది కుటుంబాలు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనే ప్రమాదం ఉందని వారు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.చేనేతల సంక్షేమానికి ఏర్పాటైన ప్రత్యేక పథకాలు అమలు కావడంలో అంతరాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు.ఇది ముమ్మాటికీ చేనేతలపై ఆర్థిక, సామాజిక దాడి అని పేర్కొంటూ, ఈ నిర్ణయం వెనుక చేనేతల అస్తిత్వాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశం ఉందని విమర్శించారు.అలాగే, స్థానిక టిడిపి కూటమి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఈ విలీన ప్రక్రియను సమర్థించడం బాధాకరమని, ఈ నిర్ణయాన్ని చేనేతలు, చేనేత నాయకులు, చేనేత కార్మికులు,మాజీ ఎంపీ బుట్టా రేణుక తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు.ఈనెల 31వ తేదీన జరగబోయే సర్వసభ్య సమావేశంలో మూడవ అంశంగా ఉంచిన ఆప్కోలో విలీనం తీర్మానాన్ని తక్షణమే తొలగించాలని, అజెండా కాపీని సవరించాలని డిమాండ్ చేశారు. చేనేతల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపై ఇప్పటికే వైసీపీమాజీఎంపీబుట్టారేణుక ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో పలు నిరసన కార్యక్రమాలునిర్వహించడంజరుగుతుందని తెలిపారు. అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ శ్రీ నూరుల్ ఖామర్ చేనేతల ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరి... లా చర్యలు తీసుకుం... టామని వారికి హామీ... ఇచ్చారు. ఈ కార్యక్రమం... లో పలువురు చేనేత కార్... ్మికులు, సొసైటీ సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనకు పీ-4 కార్యక్రమం మార్గదర్శి

**ప్రజల భాగస్వామ్యంతో సమాజంలో మార్పు పీ-4పై మంత్రి విశ్వాసం**

**ఉద్యమంగా మారుతున్న పీ-4 కార్యక్రమం**

**అడ్డంకులను అధిగమించి ముందుకు సాగుతున్న పీ-4 కార్యక్రమం**

**జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్**





నంద్యాల, మార్చి 30 (శ్రీచక్ర): పేదరికం లేని సమాజ నిర్మాణమే పీ-4 కార్యక్రమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి, ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ (ఖఉఖీూ) హాలులో నిర్వహించిన "పీ?4 వార్షికోత్సవ స్వర్ణాంధ్ర ఏ 2047" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రారంభించిన పీ?4 కార్యక్రమంపై మొదట అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఏ మార్పు ప్రారంభించినా అడ్డంకులు సహజమని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లు తెలిపారు. పీ-4 కార్యక్రమం ప్రారంభమై సంవత్సరం పూర్తవుతున్న ఈ సందర్భంలో, ప్రజలలో సహకారం, బాధ్యతా భావం పెరిగి, సమాజంలో సానుకూల మార్పు కనిపిస్తోందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాకుండా, ప్రజలే ముందుండి చేపట్టే ఉద్యమంగా మారుతోందని వివరించారు. గ్రామ స్వరాజ్య భావనను గుర్తుచేసుకుంటూ, గతంలో గ్రామాలు స్వయం సమృద్ధిగా ఉండేవని, ప్రజలు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయం ఉండేదని చెప్పారు. ఆ సహకార భావాన్ని తిరిగి తీసుకురావడమే పీ-4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని వెల్లడించారు. అనంతపురంలోని ఆర్డీటి (ఆర్డీటీ) సంస్థ సేవలను ప్రస్తావిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన "ఇండియా ఫర్ ఇండియా" కార్యక్రమంలో చిన్న చిన్న విరాళాల ద్వారా కోట్ల రూపాయలు సమీకరించగలిగిన దాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది సమాజంలో ఇంకా ఉన్న మానవత్వానికి నిదర్శనమన్నారు. గత కొన్ని దశాబ్దాల్లో అభివృద్ధి జరిగినప్పటికీ, ప్రభుత్వాలపై ప్రజల్లో నమ్మకం తగ్గిందని, పీ-4 కార్యక్రమం ద్వారా కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడే వాతావరణం ఏర్పడుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. సహాయం చేయాలనుకునే వారు, అవసరం ఉన్నవారు ఒకే వేదికపై కలిసేలా సాంకేతిక వేదికలను మరింత బలోపేతం చేయాలని సూచనలు స్వాగతించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఒక సాధారణ పథకం కాకుండా, ఒక సంస్కృతి, ఒక ఉద్యమంగా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ దీన్ని తమ సొంత కార్యక్రమంగా భావించి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమాజానికి చేసే సేవే శాశ్వతమని, మనం ఇచ్చే సహాయమే నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ఖ4 కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల ఫలితంగా రూపుదిద్దుకుని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతోందని తెలిపారు. సమాజంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సేవా మూర్తులను గుర్తించి, వారికి ప్రభుత్వ స్థాయిలో గౌరవం ఇవ్వడం ఆనందదాయకమని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యల పరిష్కారం, చెరువుల పునరుద్ధరణ వంటి పనులను ప్రాధాన్యంగా చేపడుతున్న అధికారుల కృషిని ఆయన అభినందించారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా బాలబాలికల వసతి గృహాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఉచిత అంబులెన్స్ సేవలను అందిస్తున్న దాతలను ప్రశంసిస్తూ, ప్రైవేట్ అంబులెన్స్ మాఫియా కారణంగా పేదలు ఇబ్బంది పడకుండా కట్టడి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో (ఉ.ఉ.ఊ) ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వికలాంగులకు నెలకు సుమారు 10 ట్రై-సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్న దాతల సేవలను కొనియాడిన మంత్రి, పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న విద్యాసంస్థల పాత్రను ప్రశంసించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, అదే స్ఫూర్తితో అధికారులు కూడా ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో ప్రారంభించిన 'జీరో పావర్టీ పీ4 (జివతీనీ ఖనీలవతీబిఎ ఖ4)' కార్యక్రమం సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని తెలిపారు. ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలు చేయూత అందిస్తే, పేద కుటుంబాలు కూడా ఎదిగి మరికొందరికి ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. గత సంవత్సరం మార్చి 30న ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఏడాది పూర్తౌందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయం పొందే వారిని 'బంగారు కుటుంబాలు', సహాయం అందించే వారిని 'మార్గదర్శకులు'గా పిలుస్తున్నామని తెలిపారు. జిల్లాలో 50,038 బంగారు కుటుంబాలను గుర్తించి, వాటిలో 49,865 కుటుంబాలను ఇప్పటికే 4,805 మంది మార్గదర్శకులతో అనుసంధానం చేశామని వెల్లడించారు. ఉపాధి, వైద్య సహాయం, విద్య, చిన్న వ్యాపారాలు వంటి అవసరాలకు మార్గదర్శకులు తోడ్పాటు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలో విజన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాల కోసం రూ.80 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయం, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో బంగారు కుటుంబాలకు సహాయం అందుతోందని తెలిపారు. కలెక్టర్‌గా తాను 44 చెంచు కుటుంబాలను దత్తత తీసుకుని, వారికి గ్యాస్ కనెక్షన్లు, గృహావసరాలు, ఆర్ఓ ప్లాంట్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# సీతా నాగులవరం ముస్లిం స్మశాన వాటికను యధావిధిగా.కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన షేక్ మహబూబ్ వలి

మార్కాపురంమంచి30 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత గారికి తర్లుపాడుమండలం సీతనాగులవరం గ్రామంలో ఉన్న ముస్లిం స్మశాన వాటిక స్థలాన్ని యధావిధిగా కొనసాగించాలని మరియు స్మశాన వాటికకు ప్రహరి గోడ నిర్మించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్నిఅందజేశారు. సీతానాగులవరం పంచాయితీ తీర్మానం ద్వారా 22/3 సర్వేనెంబరులోఉన్న13 సెంట్లు భూమిని ముస్లిం స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించారు. మరియు ఆ స్మశాన వాటికలో ముస్లింలను సమాధి చేసి కూడాఉన్నారు.అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆ ముస్లిం స్మశాన వాటికస్థలాన్నివేరేప్రభుత్వ సంస్థలకు లేదా.వేరేవాటికిఉపయోగించుకోవాలని గత రెండు రోజుల క్రితం స్మశాన వాటిక స్థలాన్ని శుభ్రపరిచారు. ఈ విషయాన్ని తెలిసిన తర్వాత ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ



గ్రామానికి వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి ఆ గ్రామస్తులకు అడిగి తెలుసుకాగా వారు కూడా అది ముస్లిం స్మశాన వాటిక స్థలంగా పేర్కొనడం జరిగింది. అందువలన మార్కాపురం జిల్లా కలెక్టర్ గారికి ముస్లింల స్మశాన వాటికను యధావిధిగాకొనసాగించే విధంగా తమరు చర్యలు తీసుకోవాల్సిందిగా వినతి పత్రాన్ని అందజేశారు.మరియురానున్న రోజుల్లో సీతా నాగులవరం ఆ గ్రామం కూడా మార్కాపురం మున్సిపాలిటీలో కలువనున్న సందర్భంగా ముస్లింల ప్రజలు ఆ ప్రాంతాలలో కూడా ఉంటారు కాబట్టి ఆ స్థలాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరడం జరిగినది. ఆ స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి కట్టాలని ఓ కథనం కూడా ఉంది కానీ ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి స్థలాన్ని అయితే కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని మరియు మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడవి జంతువుల దాడుల్లో చనిపోయిన పశువుల బాధితులకు నష్టపరిహారం చెక్కులు అందజేత



మార్కాపురం మార్చి 30 ( శ్రీ చక్ర)మార్కాపురం, మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఐ.ఎఫ్. ఎస్ ఎస్మరియు శ్రీ బ సబ్ డి ఎఫ్ ఓ.దోర్నాల శ్రీ నీరజ్ హన్స్ ఐ.ఎఫ్. ఎస్. వారి ఆధ్వర్యంలో అడవిజంతువుల చే చంపబడిన బర్రెలు దూడలు పశువుల యజమానులకునష్టపరిహారం క్రింద చెక్కులు అందచేయటం జరిగింది. శ్రీయుత డి.డి వారు మాట్లాడుతూ అడవి జంతువులకు హాని కలిగించరాదు. అడవి కి నిప్పు .పెట్టకూడదు. అడవి అనుకున్న పొలాల చుట్టూ సోలార్.ఫెన్సింగ్.వేసుకోవాలి.ఎలక్ట్రీఫికేషన్ వేయటం నేరం అని చెప్పి, కొత్తవారు అడవిలో ప్రెవేశించిన, వలలు, ఉచ్చులు, నాటు తుపాకులు కలిగివున్నా వారి సమాచారం మాకు తెలియజెయమని చెప్పటం జరిగింది. అడవి జంతువుల జోలికి ఎవరు వచ్చిన, అడవి జంతువులను చంపిన, మాంసం విక్రయించిన, వేటాడిన కఠిన చర్యలు తీసుకుంటాము. వారిపై నాన్ కేసులు నమోదు చేస్తాము అని తెలిపారు. మా అడవిజంతువులు చేత గాయపడిన, చనిపోయిన పశువుల సమాచారం 24 గంటలలో సమాచారం ఇస్తే వెంటనే నష్టపరిహారం ఇవ్వటంజరుగుతుంది అని ఎఫ్.ఆర్.ఓ.మార్కాపురం వారు వా. పిచ్చి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. నాగరాజు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మార్కాపురం, ఎఫ్ఆర్ఓ కలనూతల, ఉ. రవి కుమార్, జూనియర్ అసిస్టెంట్. బి. భగత్ రాజు గుండంచెర్ల, కె. నాగులవరం, గొట్టిపడియా, మాగుటూరు గ్రామాల పశువుల యజమానులు పాల్గొన్నారు.

## మీర్జా ఉస్మాన్ బేగ్ భౌతిక దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు కుందూరు, జంకె, అన్నా.



మార్కాపురం మార్చి 30 ( శ్రీ చక్ర)మార్కాపురం వైయస్సార్సీపీ కొండేపి నియోజకవర్గ పరిసరీకులు మీర్జా షంషీర్ అలిబేగ్ తండ్రి గారు ౦1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు కీ.శే. మీర్జా ఉస్మాన్ అలిబేగ్ నిన్న సాయంత్రం హైదరాబాద్లో లోని హాస్పిటల్లో అనారోగ్యంతో మరణించిన దరిమిలా ఆ యోని భౌతిక కాయాన్ని మార్కాపురం పట్టణంలోని కోర్టు కూడలి వద్ద ఉన్న తన ఇంటి వద్దకు తీసుకుని వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు కుందూరు నాగార్జున రెడ్డి, జంకే వెంకటరెడ్డి, అన్నా వెంకట రాంబాబులు మీర్జా ఉస్మాన్ అలీబేగ్ భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మీర్జా షంషీర్ అలీబేగ్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని కోరారు. భౌతిక సందర్శించిన వారిలో వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## న్యాయవాద సంఘ అధ్యక్ష, ప్రధాన ప్రధాన కార్యదర్శులుగా చంద్రుడు, మహేశ్వర్ రెడ్డిలు ఎన్నిక

కర్నూలు లీగల్, మార్చి 30 (శ్రీ చక్ర ): కర్నూలు జిల్లా న్యాయవాద సంఘ ఎన్నికల్లో అధ్యక్షులుగా బి. చంద్రుడు, ప్రదాన కార్యదర్శి టి. మహేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.మద్దులేటీ, జాయింట్ సెక్రటరీగా జహంగీర్ బాషా, స్పోర్ట్స్ సెక్రటరీగా కే ప్రభాకర్ లు గెలు పొందారు. సొమవారం జరిగిన పోలింగులో 1059 ఓటర్లకు గాను 905 ఓట్లు పోలయ్యాయి. అద్యక్ష స్థానం కోసం బి. మురళి మోహన్, బి.చంద్రుడు పోటీ పడగా 14 ఓట్ల మెజర్టీతో చంద్రుడు విజయం సాదించారు. ప్రదాన కార్యదర్శి స్థానం కోసం మహేశ్వరరెడ్డి, జి. నాగముని, కె.నాగరాజు, వై.సోమ శంకర్, ఎం.వెంకటేశ్వర్లు పోటి చేయగా టి. మహేశ్వరరిద్ధికి 490 ఓట్లు రాగా, జి. నాగమునికి 235, మిగతావారికి వందలోపే పోలయ్యాయి. 255 ఓట్ల మెజారిటితో టి. మహేశ్వరరెడ్డి గెలుపొందారు. ఉపాధ్యాక్ష పదవిపై జరిగిన పోటీలో బి. మద్దులేటి తన ప్రత్యర్ధి రసూల్ ఖాన్ పై 130 ఓట్ల మెజరిట్టితో గెలుపొందారు. జయింట్ సెక్రెటరి పదవికి జహంగీర్, సాయి ప్రదీప్ పోటి పడగా జహంగీర్ 30 ఓట్ల మెజారిటితో గెలిచారు. క్రీడల, సాంస్కృతిక కార్యదర్శి పదవికి ప్రభాకర్, బి. సుధాకార్, సురేంద్రగౌడ్, సుదీరులు పోటి పడగా ప్రభాకర్ 14 ఓట్లతో విజయం సాదించారు. కోశాదికారిగా సుమన, లైబ్రరి కార్యదర్శిగా మహేష్ కుమార్, మహిళా ప్రతినిధిగా కరుణ జ్యోతిలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. విజేతలకు ఎన్నికల అదికారులు సి.ప్రభాకర్ రెడ్డి, ఎ. అనిలు కుమార్, కావెళ్ల రామకృష్ణారెడ్డి, చక్రపాణి, ఇందుమతి తదితరాలు దృవ పత్రాలు అందజేశారు. ఉదయం 8. గంటలకు ప్రారంభమైన పోలింగ్ మద్యహ్నాం 2గం వరకు కొనసాగి సాయంత్రం ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించారు.



## పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన పీ4 కార్యక్రమం :టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి





మంత్రాలయం, మార్చి 30,(శ్రీచక్ర) : పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన పీ4 కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మంత్రాలయం ఎంపిడివో కార్యాలయంలో మార్గదర్శి బంగారు కుటుంబాలు 10-20 ? స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన పీ4 కార్యక్రమం సాధారణ పథకం కాదని, సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించి ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే మహత్తర కార్యక్రమన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేద కుటుంబాలను స్వయం సమృద్ధి వైపు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.మార్గదర్శి బంగారు కుటుంబాల కార్యక్రమం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు భవిష్యత్తుపై నమ్మకం పెరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జీరో పావర్టీ పీ4 ప్రోగ్రాం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వర్ణాంధ్ర 2047 విజన్ను డిజిటల్ ప్రదర్శన ద్వారా వివరించారు. గత ఏడాది కాలంలో పేద కుటుంబాల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు మరియు లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో యువనేత ఎన్.రాకేష్ రెడ్డి, కౌతళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు కి అందిన అవార్డులు మన నియోజకవర్గానికి గర్వకారణం. సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న వారిని సత్కరించడం అంటే సేవా భావానికి గౌరవం ఇవ్వడం అన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం కలిసి పనిచేస్తేనే పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చని పేర్కొంటూ, సంస్థలు తమ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డీపీవో భాస్కర్ తహశీల్దార్ రమాదేవి ఎంపీడీఓ నూర్జాహాన్, పెద్దకడుబురు ఎంపీడివో,విజినరీ ప్లానింగ్ ఆఫీసర్ రాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టణంలోని పేదలకు టిడ్కో గృహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ,





ఎమ్మిగనూరు,మార్చి, 30 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు పట్టణంలోని సోగనూరు రోడ్లో నిర్మించిన టిడ్కో గృహాలను పేదలకు ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర్రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బి.వి,జాయింట్ కలెక్టర్ ,టిడ్కో ఎస్సి,మున్సిపల్ కమిషనర్ ,హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ,రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి టిడ్కో అపార్ట్మెంట్ గృహాలను ప్రారంభించారు.మొదటి దశలో భాగంగా 1008 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తూ మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేసిందని ఎమ్మెల్యే బివి.జై నాగేశ్వర్రెడ్డి తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా త్వరలోనే ఈ ప్రాంతంలో కమ్యూనిటీ షాపింగ్ కాంప్లెక్స్, కూరగాయల మార్కెట్, పాఠశాలలు, పార్కులు మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బి.వి. వెల్లడించారు.గత వైసీపీ ప్రభుత్వం పేదలకు సంక్షేమం అందించకుండా టిడ్కో ఇళ్లను పంపిణీ చేయకుండా కోవిడ్ క్వారంటైన్ కేంద్రాలుగా ఉపయోగించి, తరువాత కేవలం పెయింటింగ్ పనుల పేరుతో ప్రజల ధనాన్ని వృథా చేసిందని ఆయన విమర్శించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణంలోని 6వ వార్డు శివన్న నగర్ ప్రాంతాన్ని సందర్శించి "మన ఇల్లు ? మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 650 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ?2.50 లక్షల విలువైన సబ్సిడీ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా గృహ నిర్మాణం పూర్తి చేసిన ముల్లా మెహరూన్ బీ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించి, వారికి సాంప్రదాయ వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, టిడ్కో ఎస్సి,మున్సిపల్ కమిషనర్ ,హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ,రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## వైసీపీ, మాజీ ఎంపీ బుట్టా రేణుక సొసైటీపై విష ప్రచారం చేస్తున్నారు,

**చేనేత కళాకారులు ఎవరూ పుకార్లను నమ్మవద్దు,**
**వస్త్రాల బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి కేవలం మార్కెటింగ్ విలీనం,**
**సొసైటీ ఆస్తులకు ఎటువంటి సంబంధం లేదు,**
**చేనేత కళాకారులు బీవీ కుటుంబానికి గుండెకాయ లాంటివారు**
**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి,**



ఎమ్మిగనూరు, మార్చి,30 (శ్రీ చక్ర):-పద్మశ్రీ మాచాని సోమప్ప స్థాపించిన వైడబ్ల్యుసిఎస్ (ఎమ్మిగనూరు వీవర్స్ కో - ఆపరేటివ్)సొసైటీని ఆప్కోలో విలీనం చేస్తున్నారన్నది కేవలం తప్పుడు ప్రచారం మాత్రమేనని ఆప్కోలో సొసైటీని విలీనం అసలు జరగదని, కేవలం బ్రాండ్ మార్కెటింగ్ విలీనం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సొసైటీని, చేనేత కళాకారులను ప్రభుత్వం మంచి చేయాలని చూస్తుంటే వైసీపీ సొసైటీపై విష ప్రచారం మొదలుపెట్టిందని మండిపడ్డారు. సొసైటీని ఆప్కో లో విలీనం చేస్తున్నారన్న ఆ పదం అసలే లేదని స్పష్టం చేశారు. చేనేత కళాకారులు తయారుచేసిన వస్త్రాల బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి మార్కెటింగ్ కోసమే విలీనం అని ఇది గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. దీన్ని మాజీ ఎంపీ బుట్టా రేణుకతో పాటు మరో కొంతమంది జతకట్టి సొసైటీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం సొసైటీలో చేనేత కళాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. బీవీ కుటుంబానికి చేనేతలు గుండెకాయ లాంటివారిని, వారికి చేతినిండా పని మంచి చేయడమే తమ లక్ష్యం అన్నారు. సొసైటీలో వేల సంఖ్యలో ఉన్న సభ్యులు కేవలం 250 మంది ఉన్నారని, సొసైటీ థ్రిఫ్ట్ ఫండ్ వారికి మాత్రం ఇస్తుందని మిగతా వారిని ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. 2014-19 లో సొసైటీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా త్రిబుల్ ఆర్ కింద 5 కోట్లు ఇచ్చిందని, భూమి వినియోగం కింద డబ్బులు డైవర్ట్ చేశారని తెలిపారు. చేనేత కళాకారులకు నేటి వరకు స్థలాల పొజిషన్ కూడా చూపించలేని స్థితిలో ఉన్నారన్నారు. తనపై, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఎవరు నమ్మరన్నారు. సొసైటీ ఆస్తులకు అప్పులకు మార్కెటింగ్ విలీనంకు అసలు సంబంధం లేదని, వైడబ్ల్యుసిఎస్ సొసైటీ పేరే యధావిధిగా కొనసాగుతుందని చేనేతలందరూ గమనించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సొసైటీలో పవర్ లూమ్స్, గద్వాల బ్రాండ్ పేరును వాడుతున్నారని, పద్మశ్రీ మాచాని సోమప్ప బ్రాండ్ ను దెబ్బతీస్తున్నది ఎవరని ప్రశ్నించారు. సొసైటీలో శాశ్వత మెంబర్షిప్ అసలు ఇవ్వడం లేదని, రానున్న రోజుల్లో సభ్యుల మెంబర్షిప్ పెంచుతామని తెలిపారు. చేనేతల కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మార్కెటింగ్ విలినమని, దీనిపై తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళున్నారని అటువంటి తప్పుడు ప్రచారాలను చేనేత కార్మికుల అస్సలు నమ్మవద్దని ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి కోరారు. మగ్గం నేసే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని తెలిపారు. ఇదంతా ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ఒక పూట కడుపు నింపి వారి జీవితాలను దెబ్బతీస్తున్నారని, అటువంటి వారిని ప్రజలు ఎక్కడ పెట్టాల్సింది అక్కడే పెట్టారన్నారు. చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తాము ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ. తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, టీడీపీ చేనేత నాయకులు మాచాని.మహేష్, మాచాని శివశంకర్, బండా నర్సప్ప, జ్యోతి, దేవేంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో స్కూటర్ ఢీ ....ఒకరు మృతి

మంత్రాలయం, మార్చి 30,(శ్రీచక్ర) : నందవరం మండలం ముగుతి గ్రామ సమీపన ఆటో బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంత్రాలయం మండలం రచ్చమర్రి గ్రామానికి చెందిన షాషావలి (40) తన సొంత పనులనిమిత్తమై ఎమ్మిగనూరుకు మోటార్ సైకిల్ పై బయలుదేరాడు. నందవరం మండలం ముగతి గ్రామ సమీపాన ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొని కుడి కాలు దగ్గర తీవ్ర రక్త గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య దస్తగిరమ్మ, ఇద్దరు కుమారులు పీరా, మాబువలి కలరు. కుటుంబాన్ని పోషించే పెద్ద అకస్మాత్తుగా మరణించడంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురుని కంటతడి పెట్టించింది. నందవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.



## కడూరులో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణహక్కులపై అవగాహన సమస్యలపై చర్చ జరిపిన అధికారులు.




వరదయ్యపాలెం, మార్చి 30:(శ్రీ చక్ర)కడూరు ఎస్ సి కాలనీ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు, ఎంపీడీఓ విజయమ్మ, ఏఓ గౌరీ,రెవిన్యూ మల్లికార్జున్, హాస్టల్ వార్డెన్,తదితరులు పాల్గొని ప్రజలకు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలను అధికారుల ముందుకు,తీసుకువచ్చారు. అయ్యోరిమిట్ట లోని తన స్థలంను తనకు తెలియకుండా మరొకరికి అమ్మేశారని ఓ మహిళ సమావేశం ద్రుష్టికి తీదుకొచ్చింది.ముఖ్యంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యం, స్మశానం వరకు సీసీ రోడ్డునిర్మాణం,ఎస్టీలకు రహదారి సౌకర్యం వంటి అంశాలను ప్రస్తావించారు.ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎంపీడీఓ విజయమ్మ, ఏఓ గౌరీ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రతి ప్రభుత్వం కల్పించిన 108,100,104,1064,14400లాంటి అత్యవసర సేవల టోల్ ఫ్రీ నెంబర్లు గుర్తుపెట్టుకోవాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహనా పెంచుకుని సద్వినియోగం,చేసుకోవాలని,కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు ధన్యవాదాలు తెలిపారు.అయితే కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడం పై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు.విఆర్ఓ,రజనీ కుమార్,కడూరు,నెలటూరు పంచాయతీ కార్యదర్శిలు,ఎంపీటీసి కుమారుడు సుబ్రహ్మణ్యం,ఎం జె కుమార్,ఎం సుబ్రహ్మణ్యం, వి రమణయ్య,చెంచమ్మ, ప్రసన్న, రాణెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో ట్రావెల్ బస్సులు తనిఖీలు

### రికార్డులు పరిశీలించిన ఎస్ఐ మోహన్ కుమార్

### డ్రైవర్లకు అతివేగం వద్దంటూ కౌన్సిలింగ్




కాజులూరు,మార్చి30( శ్రీచక్ర) గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రావెల్స్ బస్సులపై నిఘా పెబూ గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక తనికీ నిర్వహించారు . ఈమేరకు సోమవారం రాత్రి కాకినాడ నుంచి బయలుదేరిన పలు ట్రావెల్ బస్సులుని ఆపి రికార్డులను పరిశీలించి డ్రైవర్లను పరిమితికి మించి వేగంగా వెళ్ళరాదని, అలా వెళ్ళిన చో కలుగు అనర్ధాలు,ఆపదలు,తదితర విషయాలాపై కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

## మంత్రి సుభాష్ సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరిక. ఆహ్వానించి టిడిపి కండువా వేసిన మంత్రి సుభాష్,



కె.గంగవరం, మార్చి 30 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం దంగేరు శివారు చిట్టూరివారి పాలెం గ్రామంలో వైసీపీకి చెందిన పలువురు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామ నాయకులు కొప్పిశెట్టి సతీష్ కుమార్, చిట్టూరి సుబ్రహ్మణ్యం, గెద్దాడ శ్రీరామ్, చిట్టూరి నాగరాజు, చిట్టూరి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చేరిన నాయకులు తెలిపారు.రాబోయే రోజుల్లో రామచంద్రపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం మంజూరైన గృహాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్. విజయ సునీతఎమ్మెల్యే

కందులమార్కాపురం మార్చి 30 ( శ్రీ చక్ర)మార్కాపురం. జిల్లా.కలెక్టర్. విజయ.సునీత.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం పేదలకు వరమని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు. మార్కాపురం పట్టణంలోని 16 వ వార్డులో సోమవారం ఆమె ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి ఈ పథకం కింద నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం కింద 2.50 లక్షల మందికి లబ్ది చేకూరనుందని తెలిపారు. త్వరితగతిన ఎక్కువ గృహాలు నిర్మించేందుకు ఆధ్వర్యంలో ఈ పథకం కింద నియోజకవర్గంలో 3241 ఇళ్లను పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం రూ. 3లక్షల వరకు ఈ పదము కింద లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి. ప్రభాకర్, జిల్లా హౌసింగ్ పీడీ మోహన్ రావు, డీఈ పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, బిజెపి రాష్ట్ర నాయకులు షేక్ షబానా పివి కృష్ణారావు జిల్లా మహిళా నాయకురాలు మద్యాల లక్ష్మీదేవి తదితర నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెల్యే ఆదిమూలం ఆకస్మిక తనిఖీ





వరదయ్యపాలెం మార్చి 30(శ్రీ చక్ర)విద్యార్థులతో ముచ్చటించి, సౌకర్యాల పై ఆరా సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో పి4 పై సమీక్షా సమావేశం ప్రజల్లోకి 'పి-4' ప్రయోజనాలను తీసుకెళ్లాలిఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదేశం,సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని తరగతి గదులు, రిజిస్టర్లు, మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే. విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు.విద్యాబోధన తీరు తెన్నులు, కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో పి-4 పథకం అమలుపై ఎమ్మెల్యే ఆదిమూలం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తో కలిసి ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు.సమాజంలో అట్టడుగున ఉన్న పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి-4 కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. సమాజంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలించిన మంత్రి సుభాష్

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి సుభాష్

### మధ్యాహ్న భోజన పథకం అమలుపై మంత్రి ఆకస్మిక పరిశీలన





కె .గంగవరం, మార్చి 30 (శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె. గంగవరం మండలం కోట గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది? రుచికరంగా ఉ ందా? సరిపడినంత పెడుతున్నారా ?అంటూ పలు విధాలుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. కూరల్లో కారం తక్కువగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సుభాష్

### రూ. 1.46 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

### సచివాలయాలు, సిమెంట్ రోడ్లు ప్రారంభం

### మెరుగైన పాలన కోసమే గ్రామ సచివాలయాలు



కె గంగవరం, మార్చి 30 (శ్రీచక్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె. గంగవరం మండలంలో రూ. 1 కోటి 46 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కె గంగవరం మండలం కోట గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, దంగేరు గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, అదే గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను మంత్రి సుభాష్ ప్రారంభించారు. అలాగే శివల గ్రామంలో రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 9 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నియోజవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తూ ప్రాధాన్యత క్రమంలో పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్, ఎంపీడీవో ఎం శ్రీనివాస్, ఏఈ యేసు రత్నం, టిడిపి మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, డిసి అధ్యక్షులు నిడదవోలు సుబ్రమణ్యం, పప్పుల మసేను వెంకన్న, సిర్రా రాజకుమార్, రవ్వా భూషణం, కాటే సుబ్రమణ్యం, ఎంపీపీ పంపన నాగమణి,ఖండవల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి మురార్జీ, గాలి మకర జ్యోతి వెంకటేశ్వర్లు, మల్లిడి వెంకటరావు, ముంగి రమేష్ బాబు, గండ్రోజు శేషాద్రి, దంగేటి నాగేశ్వరరావు, చుండ్రు వీర్రాజు చౌదరి, జగతా వెంకటరమణ, మేడిశెట్టి బాబి, చొల్లంగి వెదురులయ్య, కంచుమర్తి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం ఏప్రిల్ 2 తో పదవీకాలం ముగుస్తున్న కోట గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్, వార్డ్ సభ్యులను మంత్రి సుభాష్ చేతుల మీదుగా సత్కరించారు.



## దుగ్గుదుర్రులో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభం. గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆధునిక వైద్య సేవలు.





కాజులూరు, మార్చి 30( శ్రీచక్ర) రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ .50 లక్షల రూపాయలుతో ఏర్పాటు చేసిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను కూటమి పార్టీ నాయకులు వానంశెట్టి నత్యం సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెల్త్ యూనిట్ ద్వారా మండలంలోని ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల పరీక్షలు సహా అన్ని రకాల వైద్య పరీక్షలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను దగ్గరగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ కె.వి సుబ్బరాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై సుప్రియ, డాక్టర్ జి స్వాతి, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, కొప్పిశెట్టి స్వామి నాయుడు, గ్రామ సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్, రంపల రాజు, రెడ్డి శేషారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు


## డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన




రామచంద్రపురం, మార్చి 30( శ్రీచక్ర)రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు ఈమేరకు సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. గత 17 రోజుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాలను తక్షణమే ప్రభుత్వం జీవో రూపంలో విడుదల చేయాలన్నారు . వార్డుల్లో పారిశుధ్య పనులకు సరిపడా సిబ్బందినితక్షణమే నియమించాలని,డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారితోనే వాహనాలు నడపేలా చేయాలన్నారు.లైసెన్స్ లేకుండా ఉన్న వ్యక్తి డ్రైవర్లుగా వాహనాలు ఎక్కిస్తే వారు చేసే ప్రమాదాలకు మున్సిపల్ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు టెక్నికల్ వర్కర్లుగా గుర్తించి, తదనుగుణంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల పదవీ విరమణ వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని అన్నారు. కార్మికుల కడుపు కొడుతూ పనులు చేయించుకోవడం అన్యాయమని, సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు బాబురావు,పిల్లి వెంకటరావు, గోరిపర్తి నరసింహారాజు, గుత్తుల తాతారావు, అన్నవరం, భీమశంకర్ తదితర వర్కర్స్ పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్లు వినియోగంలోకి తేవాలి. గ్రీవెన్స్ లో మున్సిపల్ కమిషనర్ కి పిర్యాదు.

రామచంద్రపురం, మార్చి 30( శ్రీచక్ర) రామచంద్రపురం పట్టణంలో గల పాత బస్టాండ్ వద్ద సులభ కాంప్లెక్స్ , అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా ఉన్న పబ్లిక్ టాయిలెట్లు వినియోగంలో తేవాలని మున్సిపల్ కమిషనర్ రాజుకి బిజెపి శ్రేణులు పలువురు వినతిపత్రం అందజేశారు ఈమేరకు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా. ఆయా చోట్ల వినియోగంలో లేని టాయిలెట్లను వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ రాజుకి సమస్యను తెలియజేసి వినతిపత్రం సమర్పించారు దీంతో ఆయన వెంటనే స్పందించి త్వరలో చేయిస్తానని మనసులో కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోనసీమ జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రెజరర్ మాదాల చిరంజీవి, తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు .



# సమ్మర్ లో చలువ చేసే 'సొరకాయ మజ్జిగ పులుసు'.. క్షణాల్లో ఇలా చేసుకోండి..!



వేసవిలో సొరకాయ శరీరానికి ఎంతో చలువ చేస్తుంది. సొరకాయను జ్యూస్ లేదా కర్రీ, పచ్చడి ఇలా ఏ విధంగా తీసుకున్నా ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇక పెరుగు కూడా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా వేసవిలో పెరుగును నిత్యం తీసుకోవడం ద్వారా అనేక జీర్ణ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. మరి సొరకాయ, పెరుగు కాంబోలో సూపర్ టేస్టీ సొరకాయ పెరుగు పచ్చడిని ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..?సూపర్ టేస్టీ సొరకాయ పెరుగు పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. సొరకాయ ఒకటి , అల్లం పేస్ట్, పెరుగు తగినంత, ఉప్పు రుచికి సరిపడా, కారం తగినంత, పసుపు చిటికెడు, కరివేపాకు , ఆవాలు, నూనె తగినంత, కొత్తిమీర తరుగును తీసుకోవాలి. ఇప్పుడు తయారీ విధానం చూస్తే.. ముందుగా సొరకాయను శుభ్రంగా కడిగి ముక్కలుగా కట్ చేసుకుని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఆ తర్వాత పెరుగును తీసుకుని అందులో రెండు గ్లాస్ లు నీళ్లు పోసి మజ్జిగ మాదిరి చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ వెలిగించి గిన్నె పెట్టుకుని దాంట్లో ఆయిల్ వేసుకోవాలి. ఆ తర్వాత అందులో సొరకాయ ముక్కలు, పసుపు, ఉప్పు వేసి బాగా ఉడికించుకోవాలి. సొరకాయ ముక్కలు మెత్తగా ఉడికిన తర్వాత అప్పటికే పక్కన పెట్టుకున్న మజ్జిగను పోసి మీడియం మంటపై ఉడికించుకోవాలి. ఇప్పుడు మరో పాన్ పెట్టుకుని నూనె వేయాలి. అందులో ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం పేస్ట్ వేసి మజ్జిగ లో బాగా ఉడికించుకోవాలి. అంతే చివరగా కొత్తిమీర వేసుకుంటే సరి.. సూపర్ టేస్టీ సొరకాయ మజ్జిగ పులుసు రెడీ అయినట్టే..

# వేసవిలో ఏ కల్లు తాగడం బెస్ట్ ? తాటి కల్లు – ఈత కల్లు ???

భారతీయ గ్రామీణ జీవనశైలిలో ప్రకృతి సిద్ధంగా లభించే పానీయాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆధునిక కాలంలో సాఫ్ట్ డ్రింక్స్ ఎన్ని వచ్చినా, మన సంప్రదాయ పానీయమైన "కల్లు" కు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ముఖ్యంగా ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న ఈ రోజుల్లో, కొత్త తరం కూడా ఈ సహజ పానీయాల వైపు మొగ్గు చూపుతోంది. ఒకప్పుడు పల్లెల్లో మాత్రమే లభించే కల్లు, ఇప్పుడు నగరాల్లో కూడా ట్రెండ్‌గా మారుతోంది.ఆర్గానిక్, నేచురల్ ఫుడ్‌పై ఆసక్తి పెరగడంతో, యువత ఈ పానీయాన్ని కొత్తగా సేవించాలని అనుకుంటోంది. కొన్ని ప్రాంతాల్లో "ఈత వనాలు" పెంచడం, సోషల్ మీడియాలో కల్లుపై చర్చలు జరగడం వల్ల ఇది మరింత పాపులర్ అవుతోంది. ఇక ఈ వేసవిలో భానుడి భగభగలకు ముఖ్యంగా తాటి కల్లు, ఈత కల్లు అనే రెండు రకాలపై ఆసక్తి పెరుగుతోంది. ఈ రెండింటి మధ్య తేడాలు, ఆరోగ్య ప్రయోజనాలు, జాగ్రత్తలు ఏమిటో తెలుసుకుందాం.తాటి చెట్టు నుంచి సేకరించే రసమే తాటి కల్లు. ఎత్తైన చెట్లపైకి ఎక్కి కుండలు కట్టి దీనిని సేకరించడం కష్టమైన ప్రక్రియ.తాజా తాటి కల్లు కొద్దిగా తీపి రుచితో ఉంటుందికొన్ని గంటల్లోనే పుల్లగా మారుతుందిఎక్కువసేపు ఉంచితే ఫెర్మెంటేషన్ వల్ల మత్తు ప్రభావం పెరుగుతుందితాటి కల్లు సాధారణంగా వేసవి కాలంలో ఎక్కువగా లభిస్తుంది. వేడి తగ్గించే సహజ గుణం ఉందని గ్రామీణ ప్రజలు నమ్ముతారు.

**ఈత కల్లు..** ఈత చెట్టు నుంచి వచ్చే రసాన్ని ఈత కల్లు అంటారు. తాటి చెట్లతో పోలిస్తే ఇవి చిన్నవిగా ఉండటంతో సేకరణ సులభం.

ఫ్రెష్‌గా తీసినప్పుడు తియ్యగా, మృదువైన రుచి

తాటి కల్లుతో పోలిస్తే మత్తు ప్రభావం కొంత తక్కువగా ఉంటుంది

ఈత కల్లు తాగినప్పుడు శరీరానికి తేలికపాటి చల్లదనం కలిగిస్తుందని భావిస్తారు.

సూర్యోదయానికి ముందే చెట్టు నుంచి సేకరించే తాజా పానీయాన్ని 'నీరా' అంటారు. ఇందులో ఆల్కహాల్ శాతం ఉండదు. ఇది ఒక అద్భుతమైన హెల్త్ డ్రింక్. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

**ఆరోగ్య ప్రయోజనాలు..**

**తాటి కల్లు:**





సహజ గ్లూకోజ్ వల్ల తక్షణ శక్తి

శరీర ఉష్ణోగ్రత తగ్గించడంలో సహాయపడుతుందని నమ్మకం

జీర్ణక్రియకు కొంత మేలు చేసే అవకాశం

**ఈత కల్లు:**

సహజ చక్కెరల వల్ల ఎనర్జీ డ్రింక్‌లా పనిచేస్తుంది

పొటాషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉండే అవకాశం

డీహైడ్రేషన్ తగ్గించడంలో ఉపయోగపడుతుందని భావిస్తారు

జాగ్రత్తలు తప్పనిసరి..

ఎక్కువసేపు ఉంచితే ఫెర్మెంటేషన్ జరిగి ఆల్కహాల్ శాతం పెరుగుతుంది. పులిసిన కల్లు తాగితే వాంతులు, విరేచనాలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. అధికంగా తీసుకుంటే లివర్, జీర్ణక్రియపై ప్రభావం పడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. అలానే శుభ్రత లేని ప్రదేశాల్లో సేకరించిన కల్లు తాగడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. మొత్తంగా తాటి కల్లు, ఈత కల్లు రెండింటికీ తమ ప్రత్యేకతలు ఉన్నాయి. ఏది మంచిదో అనేది వ్యక్తిగత రుచి, శరీర పరిస్థితి, తీసుకునే మోతాదుపై ఆధారపడి ఉంటుంది. అయితే అవగాహన లేకుండా, అధికంగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. కాబట్టి రుచి కోసం మాత్రమే కాకుండా, జాగ్రత్తగా తీసుకోవడం ఎంతో అవసరం.

# "గోంగూర పప్పు" ఇలా ట్రై చేస్తే ప్లేట్ ఖాళీనే..



గోంగూర పప్పు అనేది ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ప్రాచుర్యం పొందిన సంప్రదాయ వంటకం. పుల్లటి రుచితో, కమ్మని వాసనతో ఈ వంటకం అన్నంలో కలిపి తింటే ప్రత్యేకమైన ఆనందం ఇస్తుంది. ముఖ్యంగా వేడి అన్నం మీద నెయ్యి వేసుకుని గోంగూర పప్పు తింటే ఆ రుచి మరచిపోలేనిది. గ్రామీణ ప్రాంతాల్లో నుంచి పట్టణాల వరకు అందరూ ఇష్టపడే ఈ వంటకం ఆరోగ్యపరంగా కూడా మంచి గుణాలు కలిగి ఉంటుంది.గోంగూరలో ఐరన్, విటమిన్ అ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనత తగ్గించడంలో సహాయపడుతుందని భావిస్తారు. కందిపప్పులో ప్రోటీన్లు అధికంగా ఉండటంతో ఇది శరీరానికి శక్తినిస్తుంది. అందుకే ఈ కాంబినేషన్ రుచికరంగానే కాకుండా పోషకవంతంగా కూడా ఉంటుంది. గోంగూర పప్పులో ఉల్లిపాయలు వేయించి కలిపితే కారం-తీపి రుచి వస్తుంది. అలానే ముద్దగా కాకుండా కొంచెం గట్టిగా ఉంచితే చపాతీకి బాగా సరిపోతుంది. మిగిలిన పప్పును మరుసటి రోజు అన్నంలో కలిపి ఫ్రై చేస్తే కొత్త రుచిగా ఉంటుందికందిపప్పు: 1 కప్పు (30 నిమిషాలు నానబెట్టినది)గోంగూర: 1 కట్ట (శుభ్రం చేసి ఆకులు తీసినవి)పచ్చిమిర్చి: 4–5 (కారం బట్టి)ఉల్లిపాయ: 1 (తరిగినది)వెల్లుల్లి రెబ్బలు: 5–6 తాలింపు దినుసులు: ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు పసుపు: 1/2 టీస్పూన్

ఉప్పు: తగినంత

నూనె/నెయ్యి: తగినంత టమాటా 1, మిరపపొడి కొద్దిగా, కొత్తిమీర

తయారీ విధానం..ముందుగా కందిపప్పును 30 నిమిషాలు నానబెట్టడం వల్ల అది త్వరగా ఉడుకుతుంది.ప్రెషర్ కుక్కర్‌లో కందిపప్పు, గోంగూర ఆకులు, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, పసుపు వేసి తగినన్ని నీళ్లు పోసి 3–4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి.గోంగూర ఉడికినప్పుడు తన పుల్లటి రుచిని పప్పులో బాగా కలుపుతుంది.ఉడికిన తర్వాత పప్పులో తగినంత ఉప్పు వేసి, గరిటెతో లేదా పప్పు గుత్తితో మెత్తగా మెదపాలి. పప్పు స్మూత్‌గా ఉంటే రుచి మరింత బాగుంటుంది.ఇప్పుడు ఒక పాన్‌లో నూనె లేదా నెయ్యి వేడి చేసి ఆవాలు, జీలకర్ర వేయాలి. అవి చిటపటలాడిన తర్వాత ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి వేసి దోరగా వేయించాలి. ఈ తాలింపును పప్పులో వేసి బాగా కలపాలి.

చివరగా మరో 2–3 నిమిషాలు చిన్న మంటపై ఉడికిస్తే గోంగూర పప్పు సువాసనతో సిద్ధమవుతుంది.

**సర్వింగ్ సూచనలు..**

వేడి అన్నంలో గోంగూర పప్పు వేసుకుని పైగా కొద్దిగా నెయ్యి కలిపి తింటే రుచి రెట్టింపు అవుతుంది. పక్కన ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి లేదా పాపడ్ ఉంటే భోజనం ఇంకా రుచిగా మారుతుంది. ఇది రోటీ, జొన్న రొట్టెలతో కూడా బాగా సరిపోతుంది.

**అదనపు చిట్కాలు..**

గోంగూర ఎక్కువ పుల్లగా ఉంటే పరిమాణం తగ్గించండి

కాస్త టమాటా వేసితే రుచి సాఫ్ట్‌గా ఉంటుంది

మసాలా రుచి కావాలంటే కొద్దిగా మిరపపొడి లేదా గరం మసాలా కలపవచ్చు

వెల్లుల్లి తాలింపు ఎక్కువ వేస్తే ప్రత్యేకమైన ఫ్లేవర్ వస్తుంది

నెయ్యి ఉపయోగిస్తే రుచి మరింత రిచ్‌గా ఉంటుంది

# బెస్ట్ వెయిట్ లాస్ జ్యూస్.. రోజూ తాగితే పొట్ట వద్దన్నా పోతుంది..!!



ఇటీవలి కాలంలో పొట్ట భాగంలో చాలామందికి కొవ్వు పేరుకుపోతుంది. ఊబకాయులు సైతం పెరిగిపోతున్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి లైఫ్ ఇలా అనేక కారణాలతో ఊబకాయులు పెరిగిపోతున్నారు. అయితే అలాంటి వారు సన్నగా నాజూగ్గా కావాలంటే ఈ జ్యూస్ తాగితే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఎలాంటి జిమ్ లకు వెళ్లకుండా కేవలం ఇంట్లో ఉండే ఈ జ్యూస్ చేసుకుని తాగితే స్పీడ్ గా వెయిట్ లాస్ అవుతారని చెబుతున్నారు. మరి ఈ ఆరోగ్యకరమైన సొరకాయ జ్యూస్ ను ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..?ఈ సొరకాయ జ్యూస్ ను ఖాళీ కడుపుతో ఒక నెల రోజులపాటు తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయి తగ్గి పోతుందని వైద్యులు చెబుతున్నారు. ఇందులోని విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ బీ, విటమిన్ కే, ఐరన్, పొటాషియం గుండె ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతున్నారు. మరి ఈ సొరకాయ జ్యూస్ ను ఎలా తయారు చేసుకోవాలి..? ముందుగా సొరకాయ ముక్కలు తగినన్ని, నిమ్మరసం కొద్దిగా, కొత్తిమీర, జీలకర్ర, ఉప్పు తగినంత, అల్లం తరుగు తీసుకోవాలి.ఇప్పుడు లేత సొరకాయను తీసుకుని దాన్ని శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. అలాగే కొత్తమీరను కూడా తరుక్కుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఓ మిక్సీ జార్ తీసుకోవాలి. అందులో సొరకాయ ముక్కలు వేయాలి. వాటితోపాటే అల్లం, జీలకర్ర, కొత్తిమీర, తగినంత ఉప్పు, రుచికోసం నిమ్మరసం వేయాలి. కొన్ని నీళ్లు పోయాలి. ఇప్పుడు ఆ మిశ్రమాన్ని మిక్సీ పట్టుకుని ఓ గ్లాసులోకి తీసుకోవాలి. ఇప్పుడు ఈ హెల్దీ సొరకాయ జ్యూస్ ను రోజూ తాగాలి.

# రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగితే చాలు– లివర్, కిడ్నీలు క్లీన్..!!

జీలకర్ర సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు, ఇందులో లెక్కలేనన్ని దివ్యౌషధాలు దాగి ఉన్నాయని ఆయుర్వేదం చెబుతోంది. జీలకర్ర వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎండాకాలంలో రోజూ ఉదయం జీలక్రర నీటిని తాగడం వల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదలరు. ఒక గ్లాసు నీటిలో ఒక స్పూన్ జీలకర్ర వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని మరిగించి, వడపోసి గోరు వెచ్చగా తాగితే శరీరంలోని ప్రధాన భాగాల్లోని మలినాలు బయటకు పంపటంతో పాటుగా మరెన్నో ప్రయోజనాలు అందిస్తుంది.జీలకర్ర నీళ్లను సేవిస్తుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చువుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. పరగడుపునే జీలకర్ర నీళ్లను తాగడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీలకర్ర నీళ్లను సేవించడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. జీలకర్ర నీళ్లను తాగుతుంటే లివర్, కిడ్నీలు సైతం శుభ్రంగా ఉంటాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. జీలకర్రలో ఐరన్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. అదే విధంగా ఈ నీటిని తీసుకోవటం ద్వారా ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీలకర్రలో ఉండే యాంటీ



ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి.వంట గ్యాస్ ఇక బుక్ చేయాలంటే, ఇలా తప్పనిసరి – తాజా మార్గదర్శకాలు..!!

**ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు**

జీలకర్రలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్ యంగా మొటిమలను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. జీలకర్ర నీళ్లను రోజూ తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం.. ఈ నీళ్లను తాగితే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అయితే, జీలకర్ర నీళ్లు బీపీని తగ్గించడంలో సహాయం చేస్తాయి. కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల రక్త నాళాల్లోని అడ్డంకులు తొలగిపోతాయి.

## చుక్కకూర మటన్ కర్రీ సూపర్ టేస్ట్.. ఇలా చేస్తే అన్నం మెతుకు కూడా వదిలిపెట్టరు

చుక్కకూర మటన్ చాలా రుచికరమైన, తేలికపాటి ఆహారం. మటన్ ను చుక్కకూరతో కలిపి వండితే అది పులుపు రుచితో ఉండే సాంప్రదాయ వంటకంగా చాలా బాగుంటుంది. రొటీన్ మటన్ కర్రీకి భిన్నంగా చుక్కకూర మటన్ కూర ఇలా వండి ట్రై చెయ్యండి.

కావలసిన పదార్థాలు

మటన్ ? 500 గ్రాములు

చుక్కకూర ? ఒక పెద్ద కట్ట( శుభ్రంగా కట్ చేసి పెట్టుకున్నది)

ఉల్లిపాయలు ? 2 (సన్నగా తరిగినవి)

టమాటాలు ? 2

పచ్చిమిర్చి ? 4

అల్లం వెల్లుల్లి పేస్ట్ ? 2 స్పూన్లు

మిరప పొడి ? 1 స్పూన్

పసుపు ? అర స్పూన్

ఉప్పు ? తగినంత

గరం మసాలా ? అర స్పూన్

నూనె ? 3 స్పూన్లు

**తయారీ విధానం**

ముందుగా మటన్‌ను శుభ్రంగా కడిగి, స్టవ్ ఆన్ చేసి కుక్కర్ పెట్టి అందులో మూడు స్పూన్ల నూనె వేసి, నూనె వేడయ్యాక కట్ చేసి పెట్టుకున్న ఉల్లిపాయలు, పచ్చి మిర్చి ముక్కలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి మగ్గించాలి తరువాత టమాటాలు,వేసి ఉడికించాలి. ఇప్పుడు అందులో శుభ్రంగా కడిగి పెట్టుకున్న మటన్ వేసి బాగా కలిపి కొద్దిగా ఉడికించాలి.ఇలా వండితే చుక్కకూర, మటన్ బాగుంటుందిఆపై అందులో పసుపు, రుచికి తగినంత ఉప్పు, కారం వేసి బాగా కలిపి ఉడికించుకోవాలి. ఆపై అందులో గరం మసాలా, చుక్కకూర కూడా వేసి కుక్కర్ మూత పెట్టి ఆరు విజిల్స్ వచ్చే దాకా ఉడికించుకోవాలి. తర్వాత కుక్కర్ స్టవ్ ఆఫ్ చేసి, కుక్కర్ విజిల్ పదిలిన తర్వాత మూత తీసి, అందులో కొద్దిగా ధనియాల పొడి వేసి మళ్ళీ స్టవ్ ఆన్ చేసి సిమ్ లో పెట్టి ఉడికించుకోవాలి.డిఫరెంట్ టేస్ట్ కావాలంటే ఇలా చెయ్యండికూర బాగా అయిందని భావిస్తే స్టవ్ ఆఫ్ చేసి వేడి వేడిగా అన్నంలో గానీ, రోటీలో గానీ సర్వ్ చేస్తే ఇది చాలా బాగుంటుంది. ఈ కూర చుక్కకూర వేయటం వలన పుల్లటి రుచితో చాలా బాగుంటుంది. అప్పుడప్పుడు ఇలా కూడా వండుకుంటే డిఫరెంట్ రుచులు చూసినట్టు అవుతుంది.



# స్పోర్ట్స్ న్యూస్

## నాలా ఫిట్‌గా ఉండాలి బ్రో.. రహానేను టీజ్ చేసిన రోహిత్!

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే కండరాలు పట్టేయడంతో(క్రాంప్స్) మ్యాచ్ మధ్యలోనే మైదానం వీడాడు. అతను బయటకు వెళ్తుండుగా రోహిత్ శర్మ టీజ్ చేశాడు. డ్యాన్స్ చేస్తూ మరీ ఆట పట్టించాడు.'నాలా ఫిట్‌గా ఉండాలి బ్రో.. లేకుంటే ఇలానే కండరాలు పట్టేస్తాయి'అని రహానేతో రోహిత్ అన్నట్లు కనిపించింది. రోహిత్ మాటలకు రహానే నవ్వుతూ ముందుకు సాగాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.రోహిత్, రహానేలు మంచి స్నేహితులన్న సంగతి తెలిసిందే. ఇద్దరూ దేశవాళీ క్రికెట్‌లో ముంబైకి ఆడేవారు. వారి మధ్య ఎన్నో సాన్నిహిత్యం ఉంది. ఆ చనువుతోనే రహానేను రోహిత్ ఆట పట్టించాడు. ఇక రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టి 10 కిలోల బరువు తగ్గిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతను కరెంట్ తీగలాగా సన్నగా మారిపోయాడు. ఈ సీజన్‌ను రోహిత్ శర్మ ఘనంగా ప్రారంభించాడు.విధ్వంసకర (38 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 78) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. మరో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(43 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్స్‌లతో 81)తో కలిసి తొలి వికెట్‌కు 148 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించాడు. దాంతో ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐపీఎల్‌లో బోణీ కొట్టింది. చివరిసారిగా 2012 సీజన్‌లో తొలి మ్యాచ్ గెలిచిన ముంబై ఇండియన్స్.. ఇన్నాళ్లకు మళ్లీ విజయంతో ప్రారంభించింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు చేసిన కోల్‌కతా నైట్‌రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 220 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే(40 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67),అంగ్‌క్రిష్ రఘువంశీ(29 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51 ) హాఫ్ సెంచరీలతో రాణించారు. ముంబై బౌలరల్లో శార్దూల్ ఠాకూర్(3/35) మూడు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం ముంబై ఇండియన్స్ 19.1 ఓవర్లలో 4 వికెట్లకు 224 పరుగులు చేసి గెలుపొందింది.



## చేతులెత్తేసిన హార్దిక్.. కెప్టెన్సీ చేసిన రోహిత్!

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ శుభారంభం చేసింది. 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఆదివారం వాంఖడే వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో తిరుగులేని ఆధిపత్యం కనబర్చిన ముంబై ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.ర్యాన్ రికెల్టన్(43 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్స్‌లతో 81), రోహిత్ శర్మ(38 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 78) విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించారు. బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్(3/39) సత్తా చాటాడు. పేలవ బౌలింగ్‌తో కేకేఆర్ 221 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది.అయితే ఈ మ్యాచ్‌లో కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా తడబడ్డాడు. పరిస్థితులకు తగ్గట్లు బౌలింగ్ మార్పులు చేయడంలో విఫలమయ్యాడు. దాంతో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రంగంలోకి దిగి బౌలింగ్ మార్పులు చేశాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో విరుచుకుపడిన కేకేఆర్ ఓపెనర్లు అజింక్యా రహానే, ఫిన్ అలెన్‌లకు రోహిత్ తన వ్యూహంతో అడ్డుకట్ట వేసాడు. ఐదు ఓవర్లకే 70 పరుగులు చేసి ప్రమాదకరంగా మారిన ఈ జోడీని విడదీయడంలో హార్దిక్ పాండ్యా విఫలమవ్వగా.. రోహిత్ తన అనుభవాన్ని ఉపయోగించి ఫలితాన్ని రాబట్టాడు.ఆరో ఓవర్‌ను శార్దూల్ ఠాకూర్‌తో వేయించాలని హార్దిక్ పాండ్యాకు సూచించాడు. శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో రెండో బంతికే డేంజరస్ ఫిన్ అలెన్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఫిన్ అలెన్ ఔటవ్వకుండా ఇంకాసేపు క్రీజులో ఉండి ఉంటే కేకేఆర్ భారీ స్కోర్ చేసేది. కానీ రోహిత్ తన అనుభవంతో అతనికి కళ్లెం వేసాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. 'రాజు ఎక్కడున్నా రాజేరా'.. అని అభిప్రాయపడుతున్నారు.ఆ తర్వాత కూడా హార్దిక్‌కు రోహిత్ కొన్ని సలహాలు ఇచ్చాడు. డెత్ ఓవర్లలో బుమ్రాను తీసుకొచ్చే విషయంతో పాటు హార్దిక్‌కు బౌలింగ్ ఎప్పుడో చేయాలో కూడా చెప్పాడు. మరోవైపు హార్దిక్ పాండ్యా కెప్టెన్సీపై ఆ జట్టు హెడ్ కోచ్ మహేళ జయవర్దనే అసంతృప్తి వ్యక్తం చేస్తూ కనిపించాడు. మ్యాచ్ జరుగుతుండగానే బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేసిన హార్దిక్‌ను మందలిస్తూ కనిపించాడు. 'నేనేం చెప్పినా.. నువ్వు ఏం చేస్తున్నావ్?'అని అన్నట్లు టీవీ కెమెరాల్లో కనిపించింది.ఫీల్డింగ్ సమయంలో డగౌట్‌కే పరిమితమైన సూర్యకుమార్ యాదవ్‌తో కూడా హార్దిక్ చర్చిస్తూ కనిపించాడు. ముఖ్యంగా బ్యాటర్లకు ఏ లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలనే విషయంలో ఈ ఇద్దరు చర్చించుకున్నట్లు కనిపించింది. కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా తడబడినా.. జట్టు నిండా సారథులు ఉండటంతో ముంబై చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.హార్దిక్ పాండ్యా కూడా.. తన సహచర ఆటగాళ్ల సలహాలను స్వీకరిస్తున్నాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందే తాను పేరుకే కెప్టెన్ అని, జట్టు నిండా సారథులు ఉన్నారని తెలియజేశాడు. అందుకు తగ్గట్లుగానే వారి సలహాలను పాటించాడు.



## ప్రతి అయిదో బంతికి సిక్స్ కొట్టిన వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ 2026లో నేడు మరరో హైఓల్టేజ్ మ్యాచ్ జరుగనుంది. చెన్నై సూపర్ కింగ్స్.. రాజస్థాన్ రాయల్స్ తో తలపడబోతోంది. ఈ సీజన్ లో ఈ రెండు జట్లకూ ఇదే తొలి మ్యాచ్. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. గువాహటి స్టేడియం దీనికి వేదిక. మహేంద్ర సింగ్ ధోని లేని మొదటి గేమ్ ఇదే కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కండరాల నొప్పి కారణంగా ప్రారంభ మ్యాచ్ లకు ధోని దూరం అయ్యాడు.ఇప్పటివరకు ఈ రెండు జట్లు 31 మ్యాచ్‌లు ఆడాయి. వీటిలో రాజస్థాన్ 15, చెన్నై 16 మ్యాచ్‌లలో విజయం సాధించాయి. హెడ్ టు హెడ్ ఎంత తీవ్రంగా ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఒక్క మ్యాచ్ మాత్రమే ఆధిక్యతలో ఉంది చెన్నై సూపర్ కింగ్స్. గత సీజన్‌లో వీరి మధ్య జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ రాజస్థాన్ రాయల్స్ విజేతగా నిలిచింది. ఈ రెండూ కూడా ఛేజింగ్ ద్వారా దక్కించుకున్నవే. ఈ విన్నింగ్ స్ట్రీక్ ను కంటిన్యూ చేయాలనే పట్టుదలతో ఉంది రాజస్థాన్.అలాగే గత అయిదు మ్యాచ్‌లలోనూ రాజస్థాన్ ఆధిపత్యం కొనసాగింది. నాలుగింట్లో రాజస్థాన్ గెలిచింది. సీఎస్‌కే ఖాతాలో పడింది ఒక్క మాత్రమే మాత్రమే. ఈసారి యువ ఆటగాళ్లతో కూడిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఈ సమీకరణాన్ని మార్చాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ మ్యాచ్ ముందు చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు పీయూష్ చావ్లా జట్టుకు హెచ్చరిక జారీ చేశాడు. వైభవ్ సూర్యవంశీ సీఎస్‌కేకు అతి పెద్ద ముప్పుగా పేర్కొన్నాడు.ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో షో టైమ్ అవుట్ లో తాజాగా మాట్లాడాడు పియూష్. వైభవ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించాడు. ప్రారంభ ఓవర్లలోనే అతన్ని అవుట్ చేయాల్సి ఉంటుందని, లేదంటే భారీ స్కోర్ తప్పదని అంచనా వేశాడు. వైభవ్ ఓ ఆరేడు ఓవర్లు ఆడినా కూడా ఆటను సీఎస్కే నుండి దూరం చేయగలడని చెప్పాడు. అభిషేక్ శర్మ ఎంత ప్రమాదకర ఆటగాడో, అతన్ని అవుట్ చేయడానికి ప్రత్యర్థులు ఎటువంటి ప్లాన్లు వేస్తారో.. వైభవ్ సూర్యవంశీ విషయంలో కూడా అదే వైఖరి తప్పదని వ్యాఖ్యానించాడు.వైభవ్ తొలిసారి ఆడినప్పుడు, మొదటి బంతినే సిక్సర్‌గా మారుస్తాడని ఎవరూ ఊహించలేదని చావ్లా గుర్తు చేశాడు. ఇప్పుడు జట్లు అతని ప్రమాదకరమైన ఆటను గుర్తించి అప్రమత్తంగా ఉన్నాయని, బౌలర్లు తమ లెంగ్త్‌లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పాడు. 2025 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ మొత్తం 24 సిక్సర్లు కొట్టి సంచలనం సృష్టించాడు. ప్రతి ఐదో బంతికి ఒక సిక్సర్ బాది తన హిట్టింగ్ సామర్థ్యాన్ని ప్రదర్శించాడు.




## మహికా శర్మకు 1.7 కోట్ల ఖరీదైన కారు గిఫ్ట్ ఇచ్చిన హార్దిక్ పాండ్యా




ముంబై: క్రికెటర్ హార్దిక్ పాండ్యా తన గర్ల్‌ఫ్రెండ్‌కు ఓ ఖరీదైన లగ్జరీ కారును గిఫ్ట్‌గా ఇచ్చాడు. సుమారు 1.7 కోట్ల ఖరీదైన మెర్సిడీజ్ బెంజ్ వీ క్లాస్ కారును బహుమతిగా అందజేశాడు. స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. తన లగ్జరీ లైఫ్ స్టయిల్‌తో అందర్నీ అట్రాక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే 12 కోట్ల ఖరీదైన అల్ట్రా లగ్జరీ ఫెరారీ కారును పాండ్యా సొంతం చేసుకున్నాడు. అయితే స్వల్ప గ్యాప్‌లోనే మళ్లీ గర్ల్‌ఫ్రెండ్ మహికాను సర్‌ప్రైజ్ చేశాడు. గిఫ్ట్ ఇచ్చిన కారుతో పాండ్యా–మహికా దిగిన ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆ పిక్స్‌కు అతని ఫ్యాన్స్ రియాక్ట్ అవుతున్నారు. ఆదివారం ఐపీఎల్‌లో భాగంగా వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ సారథ్యంలోని ముంబై జట్టు ఆరు వికెట్ల తేడాతో కోల్‌కతాపై విక్టరీ నమోదు చేసిన విషయం తెలిసిందే.

## కేకేఆర్–ఎంఐ మ్యాచ్: బౌలింగ్ చేయని కామెరూన్ గ్రీన్.. కెప్టెన్ రహానె స్పందనిదే!





ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ తొలి ఓటమిని చవిచూసింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌తో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. అయితే ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన విదేశీ క్రికెటర్ కామెరూన్ గ్రీన్ ఎలా ఆడతాడో అని అంతా ఆసక్తిగా ఎదురుచూసిన విషయం తెలిసిందే. కాగా ముంబైపై అతడు బ్యాటింగ్‌లో కేవలం 18 పరుగులే చేయగా.. బౌలింగ్‌లో ఒక్క ఓవర్ కూడా వేయలేదు. రూ.25.20 కోట్లతో ఆల్‌రౌండర్ కోటాలో అతడిని కొనుగోలు చేసిన కేకేఆర్ గ్రీన్‌తో ఎందుకు బౌలింగ్ చేయించలేదనే చర్చ మొదలైంది. ఇదే ప్రశ్నను కెప్టెన్ అజింక్య రహానెను కామెంటేటర్ అడిగారు. దానికి రహానె ఏమన్నాడంటే..'బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న ముంబైని అడ్డుకోవడం పెద్ద సవాలే. ముజరబాని ఐపీఎల్‌కు కొత్త. వైభవ్ అరోరా, కార్తిక్ త్యాగి కుర్రాళ్లు. ఇంకా నేర్చుకునే దశలోనే ఉన్నారు. ఇద్దరు అనుభవం ఉన్న స్పిన్నర్లు ఉన్నప్పటికీ.. ముంబై బ్యాటర్లు అద్భుతంగా ఆడటంతో మాకు ఓటమి తప్పలేదు. ముంబైలో చాలా ఉక్కపోతగా ఉండటంతో మా బౌలర్లకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. భారీ మొత్తం పెట్టి కొనుగోలు చేసిన కామెరూన్ గ్రీన్‌తో ఎందుకు బౌలింగ్ చేయించలేదని సందేహం రావడంలో తప్పు లేదు. అయితే అతడు త్వరలోనే బౌలింగ్ చేస్తాడు. ఈ మ్యాచ్‌లో ఎందుకు చేయించలేదని అడిగితే మాత్రం.. ఆ ప్రశ్నను క్రికెట్ ఆస్ట్రేలియాను అడగమని చెబుతా. ఈ మ్యాచ్‌లో మా కాంబినేషన్ కాస్త భిన్నంగా ప్రయత్నించాం. బ్యాటింగ్‌లో బాగానే ఉన్నప్పటికీ.. బౌలింగ్ యూనిట్ ఇంకాస్త మెరుగ్గా మారాల్సిన అవసరం ఉంది' అని రహానె వెల్లడించాడు.కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానె.. మ్యాచ్ అనంతరం చేసిన వ్యాఖ్యలపై క్రికెట్ ఆస్ట్రేలియా స్పందించింది. 'కొద్దికాలం అతడు బౌలింగ్‌కు దూరంగా ఉంటాడు. కామెరూన్ గ్రీన్‌ను నడుంనొప్పి ఉంది. అందుకే అతడిని కొన్ని రోజులపాటు బౌలింగ్ చేయొద్దని సూచించాం. ఇదే విషయం కేకేఆర్‌తోనూ చర్చించాం. అతడి పరిస్థితిపై వారికి పూర్తి అవగాహన ఉంది' అని వెల్లడించింది.

## భారత ఫుట్‌బాల్ చీఫ్ నన్ను వేధించాడు.. మాజీ సీఎం కుమార్తె సంచలన ఆరోపణలు

ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ చీఫ్ కల్యాణ్ చౌబేపై సంచలన ఆరోపణలు వచ్చాయి. ఆయనపై ఏఐఎఫ్‌ఎఫ్ మహిళల ఫుట్‌బాల్ కమిటీ ఛైర్మన్, గోవా మాజీ ముఖ్యమంత్రి కుమార్తె వాలంకా అలెమావో వేధింపుల ఆరోపణలు చేశారు. మార్చి 29న ఢిల్లీలోని ఫుట్‌బాల్ హౌస్‌లో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. తనను సీనియర్ అధికారులు హేళన చేశారని, వేధించారని వాలంకా ఆరోపించారు. అయితే భారత మహిళల ఆసియా కప్ క్యాంపెయిన్‌లో భాగంగా పాలనాపరమైన లోపాలను ఇటీవల ఆమె ఎత్తిచూపిన నేపథ్యంలో ఈ వ్యవహారం వెలుగులోకి రావడం గమనార్హం.కల్యాణ్ చౌబే, ఇతర సీనియర్ అధికారుల చర్యలను ప్రస్తావిస్తూ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు అలెమావో లేఖ రాశారు. 'చౌబే, ఏఐఎఫ్‌ఎఫ్ ఉపాధ్యక్షుడు ఎన్.ఎ. హారిస్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం.సత్యనారాయన్ ప్రవర్తన గురించి మీకు చెప్పాలనుకుంటున్నాను. నా గొంతు అణచివేయడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. కల్యాణ్ చౌబే నాతో అగౌరవంగా ప్రవర్తించారు. ఆయనతో కలిసి మిగిలినవారు స్వరం పెంచి, బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. సమావేశం జరుగుతున్నంతసేపు నన్ను టార్గెట్ చేశారు' అని ఆమె ఆరోపించారు.






# ఆ క్షణం చనిపోవాలనుకున్న: నటి హేమ




## డ్రగ్స్ కేసులో తీవ్రంగా మానసికంగా క్రుంగిపోయాను ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ నటి హేమతో “మీట్ ది ప్రెస్”

తెలుగు సినిమా ఇండస్ట్రీలో నటి హేమ కు ప్రత్యేకమైన పరిచయం అవసరం లేదు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, కమెడియన్‌గా ఎన్నో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించిన ఆమె, తన సహజమైన నటనతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అదే సమయంలో నేరుగా, బహిరంగంగా తన అభిప్రాయాలను చెప్పే స్వభావం వల్ల కూడా తరచూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. టాలీవుడ్‌లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, కమెడియన్‌గా దశాబ్దాల పాటు తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి హేమ ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ నటి హేమతో నిర్వహించిన “మీట్ ది ప్రెస్” కార్యక్రమం హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాంబర్‌లో సోమవారంనాడు జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఇటీవల తనపై నమోదైన డ్రగ్స్ కేసు, దాని వల్ల తన కుటుంబం ఎదుర్కొన్న ఇబ్బందులు, మీడియా పాత్ర వంటి అంశాలపై భావోద్వేగంగా స్పందించారు. తెలుగు ఫిలిం ఛాంబర్ లో ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో నటి హేమ మాట్లాడుతూ.... డ్రగ్స్ కేసులో తనపై వచ్చిన ఆరోపణలు తనను తీవ్రంగా మానసికంగా కలచివేశాయని చెప్పారు. “ఆ సమయంలో నేను చచ్చిపోవాలనిపించింది. అంతగా మానసికంగా కుంగిపోయాను” అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాను ఎలాంటి తప్పు చేయలేదని, అందుకే చివరకు నిర్దోషిగా బయటకు వచ్చానని స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యవహారంలో కొందరు మీడియా సంస్థలు తనపై నిరాధార ఆరోపణలు చేస్తూ బురదజల్లాయని ఆమె ఆరోపించారు. ఆ వార్తల కారణంగా తన వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులు కూడా తీవ్రంగా బాధపడ్డారని చెప్పారు. “నా కుటుంబం చాలా సఫర్ అయింది. మాకు ఇది చాలా కఠినమైన కాలం” అని ఆమె పేర్కొన్నారు. అయితే మొత్తం మీడియాను ఒకే తాటిపై వేయలేమని, నిజాయితీగా వ్యవహరించే మీడియా సంస్థలు తనకు మద్దతుగా నిలుస్తాయని తాను నమ్ముతున్నానని హేమ తెలిపారు. భవిష్యత్తులో కూడా మీడియా తనకు న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బత్తుల ప్రసాద్ రావు మాట్లాడుతూ... మీడియా విషయంలో నటి హేమ ఆవేదనతో ఉన్నారు. తన మనసులోని మాటను పంచుకునేందుకు ఈరోజు ఫిలిం చేసిన మీట్ ది ప్రెస్ కు ఆహ్వానించాము. ఆమె అభిప్రాయాలను మీడియా ముఖంగా పంచుకునే వేదిక ఇది. హేమ చెబుతున్నట్టు, ఆమెనే కాదు, మేము జర్నలిస్టులం కూడా వివక్ష ఎదుర్కొన్నాం.” అని ఆయన అన్నారు.ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ప్రభు మాట్లాడుతూ... చిత్ర పరిశ్రమతో మీడియా ఎప్పుడూ స్నేహపూర్వకంగానే ఉంటూ వచ్చింది. ఈ మధ్య సోషల్ మీడియాల వల్ల కొన్ని తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయి. హేమ తన








నిర్దోషిత్వాన్ని కోర్టులో నిరూపించుకుంది. కాబట్టి ఈ విషయాన్ని గతంలో ఆమె ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో ఎవరైతే ఆమెపై బురద చల్లారో. తిరిగి ఆమెకు కోర్టులో ఊరట లభించినప్పుడు మీడియావారు ఎవ్వరూ కూడా ఆమెపై సానుకూలంగా స్పందించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫిలిం క్రిటిక్స్ ఆధ్వర్యంలో మీట్ ది ప్రెస్ కార్యక్రమం ద్వారా తన మనసులోని మాటను చెప్పుకునేందుకు వచ్చారు.” అని అన్నారు.ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేష్ కొండేటి మాట్లాడుతూ... నటి హేమ ఎన్నో రకాల పాత్రలు పోషించారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో అనేక పదవులు నిర్వహించారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా, ముఖ్యంగా మహిళలకు ఇబ్బంది కలిగితే వారికి ఎప్పుడూ కూడా ఆమె తన సపోర్టును ఇచ్చారు. ఎంతో ధైర్యంతో ప్రతీ విషయంలోనూ ముందుకు దూసుకుపోతారు. కొన్ని సందర్భాల్లో ఆమె ధైర్యాన్ని చూసి నేను ఆశ్చర్యపోయేవాడిని. అంతటి ధైర్యం గల హేమగారు కూడా కొన్ని సందర్భాల్లో కుమిలిపోవలసి వచ్చింది. కొన్ని తప్పుడు వార్తల వల్ల ఆమె తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. డ్రగ్స్ కేసు నుంచి నిర్దోషిగా బయటకు వచ్చి సంతోషంగా ఉన్నారు. అని అన్నారు. ఆ విషయాన్ని మన ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ వేదికగా తన ఆనందాన్ని.. ఆవేదనను పంచుకోవడానికి వచ్చారని అన్నారు.ఈ మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పలువురు ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా హేమ తనపై వచ్చిన వివాదాలపై వివరణ ఇవ్వడంతో పాటు, తాను ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు.

# రెడ్ ఫ్రాక్ లో ప్రియాంక మోహన్ అందాలు!



ప్రముఖ హీరోయిన్ అందాల తార ప్రియాంక మోహన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ తనదైన నటనతో అభిమానులను సమ్మోహితులను చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. 1994 నవంబర్ 20న కర్ణాటక బెంగళూరులో జన్మించిన ప్రియాంక అరుణ్ మోహన్ మూడబిద్రిలో అల్వాస్ పీయూ కళాశాలలో పాఠశాల విద్యను అభ్యసించారు. బెంగళూరులోని పీఈఎస్ విశ్వవిద్యాలయంలో బయోలాజికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఈమె ప్రస్తుతం చెన్నైలోనే నివసిస్తున్నారు. చదువుకునే సమయంలోనే 2019లో ఓంద్ కథే హెల్లా అనే కన్నడ చిత్రం ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమైన ప్రియాంక మోహన్.. 2019లో వచ్చిన నాని గ్యాంగ్ లీడర్ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. మొదటి సినిమాతోనే అమాయకపు మోముతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ప్రియాంక మోహన్.. 2024లో సరిపోదా శనివారం చిత్రంతో పరవాలేదు అనిపించుకుంది. ఆ తర్వాత డాక్టర్, డాన్ వంటి తమిళ చిత్రాలతో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది ప్రియాంక మోహన్. ఇకపోతే గత ఏడాది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో వచ్చిన ఓజీ సినిమాలో డాక్టర్ కన్మణి పాత్రతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక అప్పటినుంచి పలు భాషా చిత్రాలలో అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది . అందులో భాగంగానే ఒకటి కొరియన్ ,తమిళ్, ఇంగ్లీష్ భాషల్లో విడుదల కాబోతున్న చిత్రంలో భాగమైన ప్రియాంక మోహన్.. మరో తమిళ్ చిత్రం తోపాటు మరో కన్నడ చిత్రంలో కూడా అవకాశాన్ని అందుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ లతో బిజీగా మారిపోయింది ప్రియాంక మోహన్. ఒకవైపు తన వరుస సినిమాలతో బిజీగా గడిపేస్తున్న ప్రియాంక మోహన్ ఇటు అభిమానులను ఆకట్టుకోవడానికి ఇంస్టాగ్రామ్ వేదికగా రోజుకొక ట్రెండీ అవుట్ ఫిట్ లో దర్శనమిస్తూ ఫోటోలను పంచుకుంటుంది. అలా ఈ క్రమంలోనే తాజాగా మరో సారి రెడ్ మిర్చిలా ఘాటు అందాలను ప్రదర్శిస్తూ రెడ్ అవుట్ ఫిట్ తో మెస్మరైజ్ చేసింది ప్రియాంక మోహన్. మత్తెక్కించే చూపులతో అభిమానులను ఆకట్టుకునేలా ప్రియాంక షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతూ అందాల సోయగం అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రియాంక మోహన్ సినిమాలలో నటించడమే కాకుండా అందులో ఉత్తమ నటన కనబరిచి అవార్డులు కూడా సొంతం చేసుకుంది.బిఅందులో భాగంగానే 2019లో నాని గ్యాంగ్ లీడర్ చిత్రానికి గాను ఉత్తమ మహిళా అరంగేట్రం విభాగంలో దక్షిణ భారత అంతర్జాతీయ చలనచిత్ర పురస్కారాలకు నామినేట్ కాగా, డాక్టర్ చిత్రానికి 2022 కు గాను ఉత్తమ మహిళా అరంగేట్రం విభాగంలో తమిళ్ నుంచి అవార్డును సొంతం చేసుకుంది. మొత్తానికి అయితే ప్రియాంక మోహన్ ఒకవైపు సినిమాలలో నటిస్తూనే మరొకవైపు ఇలా గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులకు మరింత చేరువ అవుతుంది ఈ ముద్దుగుమ్మ.











Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**